తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
బుధవారం 12 ఫిబ్రవరి 2025
పేజీలు-20

## దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలి



# రేషన్ షాపుల్లో చక్కెరను తింటున్న చీమలు?



అధికారుల పర్యవేక్షణ శూన్యం..?

బ్లాక్ మార్కెట్లోకి షుగర్..?

గత మూడు నెలలుగా బ్లాక్ దందా...?

ఏఏవై కార్డులపై అవినీతి..?

ఈపాస్ మెషిన్లలో పంపిణీ చేస్తున్నట్లు చూపిస్తున్న వైనం?

లబ్ధిదారులకు తెలియకుండానే చేస్తున్న మోసం...?





కామారెడ్డి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసంధానంతో పేదరిక నిర్మూలన నిర్మూలించాలని ఆశయంతో గొప్ప దృక్పథంతో ప్రవేశపెట్టిన రేషన్ షాపులను సక్రమంగా నిర్వహించాలని డీలర్లను నియమిస్తే, వారు చేయాల్సింది ప్రభుత్వం కేటాయిస్తున్న వస్తువులను లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన బాధ్యత ఈ బాధ్యతను విస్మరించి కొందరు రేషన్ డీలర్ అక్రమాలకు పాల్పడుతూ చూసి చూడనట్లు అధికారుల అండదండలతో కుమ్మక్కైనట్లు విశ్వసనీయవర్గాల ద్వారా సమాచారం. ముఖ్యంగా లబ్ధిదారులకు అందాల్సిన చక్కర ఏఏవై కార్డులకు గత మూడు నెలల నుండి షుగర్ ను అధికారులకు ఇవ్వాలని ప్రభుత్వం కేటాయించిన లబ్ధిదారులకు మాత్రం ఇచ్చిన దాఖలాలు లేవు..? ఈ విషయంపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారు. ఇలాంటి డీలర్ల పై ఎలాంటి చర్యలు చేపడతారు. ఈ గత మూడు నెలల షుగర్ పంపిణీ చేయక ఏమైనట్లు..? లబ్ధిదారులకు ఇవ్వకుండా ఈపాస్ మెషిన్లలో పంపిణీ చేసినట్లు చూపిస్తున్న వైనం? గత మూడు నెలలుగా డీడీలు కట్టి రేషన్ డీలర్ లు షుగర్ తీసుకున్న వైనం అధికారుల తనిఖీలు లేక ఫిర్యాదుల బాక్సులను లబ్ధిదారులకు కనిపించకుండా ఎక్కడో మూలన పడేయడం పరిపాటిగా మారింది. లబ్ధిదారులకు అధికారుల ఫోన్ నెంబర్లు కనిపించకుండా బోర్డుల పైన ఫోన్ నెంబర్లు లేకపోవడం పై మతలబ్ ఏంటి? దీనిపై జిల్లా పాలన అధికారి ఎలాంటి చర్యలు తీసుకుంటారు అని లబ్ధిదారులు వేచి చూస్తున్నా వైనం? మిగతా సమాచారం రేపటి సంచికలో..!

# పట్టపగలే మట్టి రవాణా పట్టుకునే దమ్ముందా....

విలేఖర్లకు మొట్టమొఫియా బెదిరింపులు.

మట్టి మాఫితో మహా ప్రసన్నాలు పుచ్చుకోవడంతోనే ఈ బెదిరింపులకు కారణం అంటున్నారు ప్రజలు

అధికారులకు సవాలు విసురుతున్న మట్టి మాఫియా...

రాత్రి పగలనక అక్రమ రవాణా పట్టించుకోని రెవెన్యూ అధికారులు....



# ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుగుణంగా విధులు నిర్వహించాలి



రిటర్నింగ్ అధికారులు కరదీపిక పూర్తిగా చదవాలి

స్పెషల్ ఆఫీసర్లు పోలింగ్ బూత్లలో అన్ని మౌలిక అసదుయాలను పరిశీలించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):

ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలు అమలుపరచకూడదని - మిగతా2లో

## సరూర్ నగర్‌లో ఉద్రిక్తత

**హైదరాబాద్ :** సరూర్ నగర్ లో ఒక భవనం షాపుల లీజుదారులను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. హెచ్ఎండీఏ అధికారులు సదరు భవనం శిథిలావస్థకు చేరుకుందని అంటున్నారు. కేసు కోర్టులో ఉందని దుకాణదారులు వాగ్వాదానికి దిగారు. అధికారులు మాత్రం హైకోర్టు ఆదేశాలు ఉన్నాయన్ని అంటున్నారు. ఈ నేపథ్యంలో సరూర్నగర్లో పోలీసులు భారీగా మోహరించారు.

## రంగరాజన్ ను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**రంగారెడ్డి :** చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి హనుమంతరావు మంగళవారం పరామర్శించారు. అయన ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసారు. దాడి ఘటనను అడిగి తెలుసుకున్నారు. మహేందర్ రెడ్డి మాట్లాడెఉతూ దేవుని పేరు, రామును పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరం. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రంగరాజన్ పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నాం. రాముని పేరు పై దాడులు చేస్తే సహించేది లేదు. నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచమని ఆదేశిస్తున్నామని అన్నారు.

## సంగారెడ్డి అంబెద్కర్ స్టేడియం అభివృద్ధికి 32 కోట్లు మంజూరు చేయండి

**సంగారెడ్డి :** సంగారెడ్డి బి ఆర్ అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కొరకు 32 కోట్ల రూపాయలు మంజూరు చేయించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డికి తెలిపిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్టేడియం కు సంబంధించిన ప్రతిపాదనలు అందచేయడం జరిగింది అందులో ఇండోర్ స్టేడియంలో బాస్కెట్ బాల్ ,కబ్బడ్డి,షటిల్, చెస్,హ్యాండ్ బాల్,వాలీ బాల్, జిమ్,మరియు ఔట్ డోర్ లో సింథటిక్ 800 మీటర్స్ రన్నింగ్ ట్రాక్,ఫూట్ బాల్,హాకీ,ఖో ఖో,బాక్స్ క్రికెట్ అన్ని క్రీడలను అభివృద్ధి చేయుటకు గాను సుమారు 32 కోట్ల రూపాయల ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయా చైర్మన్ తోపాజి అనంత్ కిషన్ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ రామచందర్ నాయక్ కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతి లాల్,యూత్ కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనపై మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్, బిజెపిలకు లేదు

**కరీంనగర్ :** కరీంనగర్ లో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన దేశానికే మార్గదర్శకం. భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ ఎప్పుడో స్పష్టం చేశారు ఎవరి లెక్క ఏంటో తేలాలని. బిఆర్ఎస్ బిజెపి దొందు దొందే రాంగ్ డైరెక్షన్ లో పోయేలా లాగ ఈ రెండు పార్టీలు ప్రవర్తిస్తున్నాయని అన్నారు. బిఆర్ఎస్ బిజెపిలకు కుల గణనపై మాట్లాడే నైతిక అర్హత లేదు.బిజేపి కులగణనను వ్యతిరేకిస్తు అపిడపిట్ ధాఖలు చేసింది.మొన్నటి సర్వేలో పాల్గొనని వారు కేసిఆర్ కేటీఆర్ హరీష్ రావు కు ఫామ్ లు పంపుతున్నాం.మేము ప్రణాళిక సంఘం ఆద్వర్యంలో కులగణన సర్వే చేశాం. మీ వివరాలు ఇప్పుడైనా ఇవ్వండి...అప్పుడే మీకు మాట్లాడే అవకాశం ఉంటుంది. సర్వేలో పాల్గొనని వారికి మాట్లాడే అర్హత హక్కు లేదు . బిజేపి కి చేతనైతే దేశవ్యాప్త సర్వే చేయడానికి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అనుమతి తీసుకోండి. నిర్ణయం నుంచి నివేదిక దాకా నివేదిక నుంచి నిధుల దాకా ఎలా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ బిసిలకు న్యాయం చేసేలా కృషి చేస్తుంది. మేదావులు, అన్ని కులాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తాం. ప్రజల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. బిసి లలో ముస్లీం మైనారిటీ అనేది ఇప్పుడు కొత్తతి కాదు.అర్బన్ నక్సల్స్ పేరుతో ఒక సెక్షన్ క్రిందకు నెట్టవద్దు.ఎర్ర చొక్కా వెసుకున్న వాళ్ళంతా నక్సల్స్ అనడం సరైన పద్దతి కాదు.ప్రగతిశీల భావాలు కలిగిన తాను నిన్న నామినేషన్ సందర్భంగా ఎర్ర చొక్కా వేసుకున్నా.అంతమాత్రాన నేను నక్సలైట్ ను అవుతానా అని ప్రశ్నించారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుగుణంగా విధులు నిర్వహించాలి

-మొదటిపేజీ తరువాయి

జిల్లా కలెక్టర్ తేజస్నందులాల్ పవర్ తెలిపారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సూర్యాపేట జిల్లా నందు జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఆర్వోలకు, ఎంపీడీవోలకు, ఎంపీవోలకు, నామినేషన్స్,స్క్రుటిని, ఉపసంహరణ, బ్యాలెట్ పత్రాల ముద్రణ,గురించి అలాగే ఆరోలకు సంబంధించిన విధుల గురించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి ఎన్నికల నిర్వహణ తీరుతనులపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా నిర్వచించాలని,ఎన్నికల నిబంధన గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని,రిటర్నింగ్ అధికారులు తప్పక కరదీపికను పూర్తిగా చదవాలని,అప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించగలుగుతారని కలెక్టర్ అన్నారు.ఎలాంటి సందేహాలు ఉన్న అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.నామినేషన్ల స్వీకరణ,స్క్రూటిని,ని ఉపసంహరణ ప్రక్రియలను ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు.సమయపాలన పక్కాగా పాటిస్తూ ఎన్నిక ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.బ్యాలెట్ పేపర్లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాలని,ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా రూపొందించాలని,పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు వారికి కేటాయించిన గుర్తుల తో పాటు "నోట" సింబల్ కూడా తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సూచించారు.ఎలాంటి ఆక్షేపణలకుతావు లేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ముందుగా మాస్టర్ ట్రైనింగ్ రమేష్ ఎన్నికల నిర్వహణ తీరికనులపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు జడ్పీ సీఈవో వివి అప్పారావు స్పెషల్ అధికారులు ఆరువోలు ఎంపీడీవోలు,ఎంపీలు పాల్గొన్నారు.

# శివరాత్రి ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ సమీక్ష

**హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అవసరమైన ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఈఓలతో సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్షా సమావేశనీ నిర్వహించారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, భద్రకాళి తదితర దేవస్థానాల్లో అవసరమైన ఏర్పాట్లపై అధికారులు మంత్రికి వివరించారు. గత ఏడాది శివరాత్రి నిర్వహణా అనుభవాల ఆధారంగా ఈ ఏడాది చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రధాననీగా క్యూ మేనేజ్ మెంట్, మంచి నీటి వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్ల(తడకలతో) ఏర్పాటు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారుల నుండి మంత్రి సురేఖ వివరాలు సేకరించారు. మహాశివరాత్రి నేపథ్యనీలో శివాలయ క్షేత్రాలకి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోలీస్ శాఖ సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణకు తగు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఆయా దేవాలయాలున్న పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో స్థానిక, ఆంగ్ల భాషల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్,



అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, వరంగల్ డిసి సంధ్యారాణి, ఆర్జేసీ రామకృష్ణ, హైదరాబాద్ డీసీ కృష్ణ ప్రసాద్, జిల్లా అసిస్టెంట్ కమిషర్లు, అన్ని ప్రముఖ శివాలయాల ఈవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ కార్యకర్తల సమీక్ష సమావేశం

**-వెల్లడించిన మండల పార్టీ అధ్యక్షుడు నాగప్ప**



**తాండూర్ ఫిబ్రవరి 11ప్రజా జ్యోతి :-**

నేడు కాంగ్రెస్ కార్యకర్తల సమీక్ష సమావేశం ఉంటుందని తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నే నాగప్ప ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమీక్ష సమావేశం ఉంటుందన్నారు. ఇట్ ఇస్ సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారు అన్నారు. ఈ సమావేశం చించోలి రోడ్డు మార్గం రాంపూర్ గేటు సమీపంలో నూతనంగా నిర్మించిన ఎల్మకన్నె పీఏసీఎస్ గోదాంలో బుధవారం ఉద యం 11 గంటలకు నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులు హాజరుకావాలని కోరారు.

## రాష్ట్రంలో మున్నూరు కాపు జనాభాను తగ్గించి చూపించిన ప్రభుత్వం

**జగదేవపూర్: ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి)**



గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా 28 లక్షలుగా అధికారికంగా ప్రకటించింది. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపులపై వివక్ష చూపుతూ 13 లక్షలు మున్నూరు కాపు జనాభా అని చెప్పడం సిగ్గుచేటు అని జగదేవపూర్ మండల మున్నూరు కాపు సంఘం కోఆర్డినేటర్ ముచ్చపతి బాలయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు అధికంగా ఉన్నారని రాష్ట్రంలోని ఒక అగ్రవర్ణ కులాల పెత్తనంతో బీసీలను అనగదొక్కాలని చూస్తున్నారు. కానీ రాష్ట్రంలో ఆ కులానికి తగిన బుద్ధి చెప్పి భవిష్యత్తులో బీసీలదే రాజ్యాధికారంగా అడుగులు వేసే క్రమంలో రాష్ట్రంలోని బీసీలంతా ఏకతాటిపైకి రావాలన్నారు. భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పి మున్నూరు కాపులను అత్యధికంగా గెలిపించుకొని రాష్ట్రంలో మా సత్తా ఏమిటో చూపిస్తామని అన్నారు. ఈ దొంగ సర్వేలతో అగ్రవర్ణ పెత్తనాన్ని సమాధి చేయడం ఖాయమన్నారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని బీసీలను తక్కువ చేయడం మానుకోవాలన్నారు

# పట్టపగలే మట్టి రవాణా పట్టుకునే దమ్ముందా....





**-విలేఖర్లకు మొట్టమొఫియా బెదిరింపులు.**

**-మట్టి మాఫితో మహా ప్రసన్నాలు పుచ్చుకోవడంతోనే ఈ బెదిరింపులకు కారణం అంటున్నారు ప్రజలు**

**-అధికారులకు సవాలు విసురుతున్న మట్టి మాఫియా...**

**-రాత్రి పగలనక అక్రమ రవాణా పట్టించుకోని రెవెన్యూ అధికారులు....**

**మనోహరాబాద్, ఫిబ్రవరి 11, ( ప్రజా జ్యోతి)**

పట్టపగలే మట్టి కొడతా దమ్ముంటే పట్టుకోవాలి అని మట్టి మాఫియా అధికారులకు ఛాలెంజ్ చేస్తున్నారు. మండల పరిధిలోని కొండాపూర్ పారిశ్రామిక వాడలో పాలట గ్రామానికి చెందిన ఓ ప్రముఖ నాయకుడు అధికారులను మామూలు మత్తులో నుంచి రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారు ఈ విషయంపై పలు మార్లు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు పట్టించకపోవడంపై తీవ్ర విమర్శలు తలెత్తుతున్నాయి. ముడుపులు అందుతున్నాయి అనే అధికారులు సిబ్బంది లేదంటూ దొంక తిరుగు మాటలు చెబుతున్నారని చుట్టుపక్కల రైతులు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలాగనే కొనసాగితే రాబోయే కాలంలో ఏ రైతు పొలంలో పంట సాగు సాగదని తీవ్రస్థాయిలో రైతుల నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే ఆర్డీవో, మైనింగ్ అధికారులు స్పందించి అధికారులపై మరియు మట్టి రవాణా దారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు..

# దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**-ఎస్ఐ చంద్రమోహన్**

**జగదేవపూర్: ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి)**



జగదేవపూర్ మండలంలో తిగుల్ నర్సాపూర్, కొండపోచమ్మ ఆలయం వద్ద సోమవారం రాత్రి కనువిప్పు అనే కార్యక్రమం ద్వారా సైబర్ నేరాల గురించి, మూఢనమ్మకాల గురించి, సామాజిక రుగ్మతల గురించి, సోషల్ మీడియా దాని ప్రభావం గురించి,మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ దేవుడి దర్శనానికి వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలని, చైన్ స్నాచింగ్, పిక్ ప్యాకెటింగ్ జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తుల మాటలు నమ్మవద్దు జాతరలో దొంగలు ఉంటారని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకుని గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్త జాతరకు వచ్చిపోయే భక్తులు ఎలాంటి రోడ్డు ప్రమాదం జరగకుండా జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే గంటలోపు సైబర్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. గ్రామంలో పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా, ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని మరియు నగదు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, ప్రకాష్, బిక్షపతి, నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రదేశాల నుండి వచ్చిన భక్తులు గ్రామ ప్రజలు యువతి యువకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**సంగారెడ్డి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**



జలా వాగులో మంగళవారం గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్గోయ్-హోద్నూర్ గ్రామ శివారులో గల జలా వాగులో మహిళ మృతదేహం నాలుగు నెలల కిందటనే చనిపోయి ఉంటుందని, ఆమె వయస్సు 45 నుంచి 50 సంవత్సరాలు ఉండవచ్చని, మృతదేహం పూర్తిగా ఎముకలు తేలి వాగులో కొట్టుకొని వచ్చినట్లుగా ఉందన్నారు. ఆమె ధరించిన వస్త్రాలు నల్లని రంగు స్వెటర్ దానిమీద గులాబీ రంగు ఆకుల డిజైన్ మరియు పసుపు పచ్చ పట్టు చీర కలిగి ఉందని తెలిపారు. ఈ మేరకు హోద్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. ఎక్కడైనా మిస్సింగ్ కేసు నమోదు అయినట్లయితే పూర్తి వివరాలకు పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని చెప్పారు.

# మాయమాటలతో పబ్బం గడుపుతున్న ప్రభుత్వం

**-బిఆర్ఎస్ పార్టీ నాయకులు దచారం కనకయ్య**

**జగదేవపూర్, ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి)**



దేశానికి అన్నంపెట్టే రైతులను మోసం చేస్తూ, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయ మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతున్నదని జాగదేవపూర్ మండల బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పిన మాయ మాటలను నమ్మి ఓట్లు వేసిన ప్రజలు ఇప్పుడు గోసపడుతున్నారని అన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 420 రోజుల పాలనలో 410 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, ఇదే రైతు వ్యతిరేక పాలనకు నిదర్శనమని చెప్పారు. కనీసం 50శాతం రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు రైతులు ఎరువుల కోసం చెప్పులు క్యూలో పెట్టిన సంఘటనలు తిరిగి కాంగ్రెస్ పాలనలో పునరావృతం అవుతున్నాయని చెప్పారు. ఇప్పటివరకు ఒక రూపాయి కూడా రైతు భరోసా కింద రైతులకు ఇవ్వలేదు.. రైతు యాచించాలని ఈ ప్రభుత్వం కోరుకుంటోందంటూ ధ్వజమెత్తారు. మొన్నటి వరకు కుల గణన డ్రామా చేశారని దుయ్యబట్టారు. "ఊరూరా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ పత్రం ఇవ్వాలి. ఏ ఊళ్లో ఎంత రుణమాఫీ చేశారో లిస్ట్ బయటపెట్టాలి. ఏ ఊళ్లో ఎంతమందికి బోనస్ ఇచ్చారో డిక్లరేషన్ ఇవ్వాలి. ఏ ఊళ్లో రైతు కూలీలకు ఎంత బాకీ పడ్డావో ఆ లిస్ట్ కూడా బయటపెట్టాలి" అని డిమాండ్ చేశారు. కుక్కను చంపే ముందు పిచ్చిదని ముద్ర వేయాలని.. రైతు బంధు పథకాన్ని కూడా బొందపెట్టే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తోందంటూ కనకయ్య నిప్పులు చెరిగారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన లెక్కల్లో బీసీలను తగ్గించి తప్పుడు లెక్కలు చూపుతున్న కాంగ్రెస్కు గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు,కుల గణనతో బీసీలను అణగివేసే కుట్రకు కాంగ్రెస్ తెరలేపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విధానం కొనసాగిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆపార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇదే సమయంలో ఓసీ జనభాను పెంచి చూపుతోందని ఆరోపించారు. బీసీ సబ్ కమిటీలో భట్టి, పొన్నంను కాదని జానారెడ్డిని పెట్టడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని అవగతమవుతోందన్నారు. ఈ లెక్కల్లో లోపాలున్నాయని అధికారిక నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలనే కుట్ర చేస్తున్నారు. రూ.22 వేల కోట్లు ఎక్కడ దారి మళ్లాయో లిస్ట్ బయటపెట్టాలి. ఈ ప్రభుత్వం పచ్చి దొంగ మాటలు మాట్లాడుతోంది. ఈ ప్రభుత్వాన్ని రైతులు నిలదీయాలి. ప్రమాణ పత్రం ఎందుకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని అడగండి. .ఒక్కొక్క రైతుకు, ఒక్కొక్క ఎకరానికి ప్రభుత్వం బాకీ పడ్డ మొత్తం 17,500, ఊరూరా పోస్టర్లు వేసి మరీ రైతులకు తెలిసేలా చేస్తాం. రైతు బంధును లేకుండా చేయాలనే చిల్లర ప్రయత్నం రేవంత్ చేస్తున్నారు. రైతులను దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. రైతులు అడుక్కుంటారా అని వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతున్నారు.

# శేరిలింగంపల్లి జోన్ లో బల్దియా కమిషనర్ ఇ లంబర్తి పర్యటన

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**



శేరిలింగంపల్లి జోన్ పరిధిలో బల్దియా కమీషనర్ ఇలంబర్తి హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ,ట్రాఫిక్ సి పి జోయల్ డేవిడ్,ప్రాజెక్ట్ సిఇ భాస్కర్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సహా ప్రాజెక్టు విభాగంతో పాటు ఇతర విభాగాల అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా జోన్ పరిధిలోని ఐటిటి జంక్షన్ ,గచ్చిబౌలి జంక్షన్ ,రాడిసన్ జంక్షన్ ల వద్ద చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి సుందరీ కరణ పనులను కమిషనర్ పరిశీలించారు .ఐటిటి జంక్షన్ వద్ద హెచ్ సి టి పథకంలో కొత్తగా నిర్మించబోయే ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కూడళ్ళ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కమిషనర్ కు వివరించారు.ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... కూడళ్ళ సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.పెరుగుతున్న ట్రాఫిక్కు అనుగుణంగా కూడళ్లను అభివృద్ధిపరిచి వాహనాలు సులువుగా ముందుకు సాగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగని రీతిలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఐటిటి జంక్షన్లో చేపట్టనున్న ఫ్లైఓవర్,అండర్ పాస్ నిర్మాణములకై ఆస్తుల సేకరణ ట్రాఫిక్ ఇతర అంశాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఐటి పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్లో రహదారుల విస్తరణ,కూడళ్ల సుందరీకరణ మరింత సౌకర్యాన్ని కలిగించేలా చూడాలని అధికారులను కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు .ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# దొంగతనాల పై ప్రజలను అప్రమత్తం చేస్తున్న పోలీసులు







**- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**పరిగి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**

పరిగి మండలం నరసయ్యగూడ గ్రామంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం ను పరిగి ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజంలో జరిగే దొంగతనాల పై అప్రమత్తంగా వుండాలని తెలియజేస్తూ..గ్రామాలపై కూడా దొంగల ముఠాలు టార్గెట్ చేస్తున్నాయని, ఎవరు లేని సమయంలో అధిక సంఖ్యలో దొంగతనాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజలు అప్రమత్తమై గ్రామాలలో సాధ్యమైనంత వరకు స్వతాగా కలిసికట్టుగా గ్రామ పెద్దలు కలిసి సిసి కెమెరాలు ఏర్పాటు. చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరగాళ్ళు యువకులను ఉద్యోగులను టార్గెట్ చేస్తూ స్మార్ట్ ఫోన్ వాడే వారిపై నిఘా పెట్టి ఓటీపీల పేరుతో లింకుల పేరుతో లక్షలకు డబ్బులు వసూలు చేసి బ్లాక్ మెయిల్ చేసి ఇబ్బందులకు గురిచేస్తారని వీటన్నిటిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏమైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్, నరసయ్యగూడ గ్రామ పెద్దలు పులిందర్ రెడ్డి మాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని సన్మానించిన బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**

నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తూన్న నాయకుడు గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న గచ్చిబౌలి కార్పొరేటర్ వాసెపల్లి గంగాధర్ రెడ్డి నాలుగు సంవత్సరాలు కార్పొరేటర్ పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హనుమంతు నాయక్ ఉపాధ్యక్షులు రాయుడు, ఉరడి మలకయ్య, బి రాంబాబు నాయక్,నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మహిళా సోదరిమణులు యువజన నాయకులు కాలనీ పెద్దలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు.గచ్చిబౌలి డివిజన్ ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న గంగాధర్ రెడ్డి కి గచ్చిబౌలి డివిజన్ కాలనీ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకోవచ్చిన రోడ్డు భవనాల ప్రజల ఇబ్బందులను

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి)



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నుండి బాచుపల్లి వరకు వెళ్లే రోడ్డు ను హెచ్ఎండిఏ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సమన్వయం లోపంతో నిధులు లేక రోడ్డు ను పూర్తిచేయందున స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. రోడ్డు సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## మెడికల్ విద్యార్థులు శవ ప్రమాణ స్వీకారం



మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు మంగళవారం నాడు ప్రాక్టికల్స్ కి ముందు వారికి (శరీర నిర్మాణ శాస్త్రం )విజ్ఞానాన్ని పంచే శవాన్ని ఎల్లప్పుడు గౌరవాన్ని, విధ్యుతను కలిగి ఉంటామని కృతజ్ఞులమయి ఉంటామని వైద్య విద్యార్థులు ప్రొఫెసర్ల ముందు ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్, డాక్టర్ రవీంద్రకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవిశంకర్, డాక్టర్ జయ, అనాటమీ విభాగం డాక్టర్ అర్చన, ఫిజియాలజీ విభాగం డాక్టర్ శాంతా కుమారి, డాక్టర్ శివదయాళ్, డాక్టర్ కిరణ్ కుమార్ , డాక్టర్ సుమంత్ వైద్య సిబ్బంధి, పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణ నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




-గ్రామపంచాయతీ ఎన్నికలపై రిటర్నింగ్ అధికారులకు సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి విడత శిక్షణ



సంగారెడ్డి , జనవరి 11 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

గ్రామపంచాయతీ ఎన్నికలను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం స్టేజ్1, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ,జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా ఆధ్వర్యంలో మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహా య రిటర్నింగ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎంత అనుభవం వున్నా శిక్షణ చాలా అవసరమని అన్నారు . నియమ నిబంధనలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులు , సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తిస్థాయి అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి వివాదాలకు తప్పిదాలకు తావు లేకుండా నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం ద్వారా అందించబడిన కరదీపిక (హ్యాండ్ బుక్ ) ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సిన రోజు నుండి , నామినేషన్ల స్వీకరణ ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకనుగుణంగా నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాల కోసం పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేకంగా కొత్త బ్యాంకు ఖాతాను తెరువాల్సి ఉంటుందని, ఈ ఖాతా ద్వారానే ఎన్నికల కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలు జరుపాలని ఈ.సీ నిర్దేశించినందున నామినేషన్ పత్రాల కోసం వచ్చే అభ్యర్థులకు ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. నామినేషన్ల దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్ లో ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని ,ఓటరు జాబితాలోని పేరును అక్షర క్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉందని తెలిపారు . అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్ సమర్పిస్తే అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి ,ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటి అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతిరోజు త్వరితగతిన డైలీ రిపోర్టును ఉన్నతాధికారులకు పంపించాలని, సంబంధిత వెబ్సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు . ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా రూపొందించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు నోటా సింబల్ ను కూడా తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికల ను నిర్వర్తించాలని ఎన్నికల అధికారులకు హితవు పలికారు. ఈ శిక్షణ తరగతుల్లో జానకి రెడ్డి, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, ఏ పీ డి బాలరాజు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు,ఎంపీడీఓలు,సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## పోలీసుల సహాయంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తిరిగి అప్పగింపు

రాజంపేట ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)




రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవత్సరం పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు గుర్తించి తిరిగి యజమానికి అప్పగించిన సంఘటన ప్రశంసనీయంగా మారింది. రాజంపేట మండల కేంద్రానికి చెందిన గుర్రాల రమేష్ తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన పోలీసు శాఖ, సైబర్ నేర పరిశోధన మరియు విశ్లేషణ వ్యవస్థ ద్వారా అన్వేషణ జరిపి, మొబైల్ ఫోన్‌ను గుర్తించి యజమానికి అప్పగించారు. ఈ సందర్భంగా మొబైల్ ఫోన్ గుర్తింపులో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుల్ రవీందర్, చిరంజీవి శైలజలను అధికారులు అభినందించారు. పోలీసు శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు. తన మొబైల్ ఫోన్ తిరిగి పొందిన గుర్రాల రమేష్, కృషి చేసిన పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ తరహా సేవలు మరింత వేగంగా అందించేందుకు పోలీసు శాఖ మరింత అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ప్రజలు కోరుతున్నారు.

# చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని తుర్క చెరువు, శ్రీరామ్ కుంట చెరువులను కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాజీ కార్పొరేటర్లు, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.చెరువుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, చెరువుల పరిరక్షణతో సమీప కాలనీవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పర్యావరణ పరిరక్షణ చెందుతుందన్నారు. గత పదేళ్ల కాలంలో మిషన్ కాకతీయ పథకం కింద నియోజకవర్గ పరిధిలోని అనేక చెరువులను అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులను అభివృద్ధి పరుస్తామని అన్నారు. అంతకముందు స్థానికంగా గల హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ స్వామివారికి, కనకాల మేడలమ్మ దేవాలయంలో అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ, మేనేజర్ జయరాజ్, పవన్, ఏఈ ప్రవీణ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు జ్యోతి నర్సింహా రెడ్డి, బొబ్రాదేవి చందు ముదిరాజ్, పెద్ది రెడ్డి సుజాత, బాలాజీ నాయక్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్



సలీం, చంద్రగిరి జ్యోతి సతీష్, ఉపాధ్యక్షులు అజయ్ చౌదరి, 29వ డివిజన్ అధ్యక్షులు నర్సింహ రాజు, నాయకులు సాంబశివరెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.కే.ఖాన్, స్వామి, దశరథ్, జస్వంత్, ముత్యాలు, బిక్షపతి, మేకల మధుసూదన్, సంద్ర వెంకటేష్, ప్రదీప్,అజయ్ చౌదరి, దూసకాంటి వెంకటేష్, విష్ణు, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, మహిళా నాయకులు కృష్ణ మంజరి, లత, బాచుపల్లి డివిజన్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కఠిన నియమాలు జిల్లా కలెక్టర్




**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్లారెడ్డి, మధ్యాహ్నం బాన్సువాడ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టబద్ధంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని, ఎన్నికల విధులపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ అందించిన హ్యాండ్ బుక్‌ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. పారదర్శకతే లక్ష్యం నామినేషన్‌ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో జరపాలని కలెక్టర్ పేర్కొన్నారు. నామినేషన్ ప్రక్రియకు అనువుగా గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేయాలన్నారు. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లను అక్షరమాల క్రమంలో ముద్రించాల్సి ఉంటుందని,



ఓటరు జాబితాలోనూ అదే క్రమాన్ని పాటించాలని సూచించారు. అభ్యర్థుల నామపత్రాలను పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్కరించినవి స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సమయపాలన కీలకం ఎన్నికల అన్ని ప్రక్రియలలో సమయపాలన పాటించాలని, రోజువారీ రిపోర్టును వెంటనే పంపాలని కలెక్టర్ ఆదేశించారు. నామినేషన్ పత్రాలను సంబంధిత వెబ్‌సైట్‌లో స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. పూర్తి పారదర్శకంగా, నిర్దేశించిన విధి విధానాల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. అధికారుల హాజరు ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, మాస్టర్ ట్రైనర్లు నాగరాజు, సురేందర్, శ్రీనివాస్, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాన్నికి ఉండగా నిలిచిన సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం



**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి11:**

గద్వాల మండలం బీరెల్లి గ్రామం లో భార్యాభర్త ఇద్దరు అనారోగ్యంతో సతమతమవుతున్న పరిస్థితుల్లోమేమున్నాము మీకు అండగా ఉన్నాము అంటూ సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం నిలిచింది.పేరు మద్దిలేటి (55)ఈయనకు భార్య ఇద్దరుపిల్లలు అమ్మాయి అబ్బాయి అమ్మాయికి పెళ్లి చేయడం జరిగింది అబ్బాయి ప్రస్తుతం చదువుతున్నాడు మద్దిలేటి కి లివర్ ప్రాబ్లం వల్ల ఒకసారి మేజర్ ఆపరేషన్ చేయడం జరిగింది మరల ఒకసారి కూడా ఆపరేరషన్ చేయాలనీ డాక్టర్స్ చెప్పారు అంతేకాకా తన భార్య గోపాలమ్మ కు కూడా తీవ్రమైనఅనారోగ్య



పరిస్థితులు ఉన్నాయి ఆమె కూడా ప్రస్తుతం హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేసుకుంటుంది ఇద్దరు కూడా హాస్పిటల్లో ఉండడం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి అని హాస్పిటల్ ఖర్చులకోసం సోషల్ రెస్పాన్సిబిలిటీ టీంను రిక్వెస్ట్ చేయడమ్ తో బీరెల్లికి వెళ్లి మద్దిలేటి ను పరామర్శించి వారి పరిస్థితులు తెలుసుకొని టీమ్ నుండి 37421/- రూపాయలుఅందజేయడంజరిగింది.ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు రాఘవేంద్ర,సంజయ్ కుమార్,బెంజవెను,దానయ్య,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల చుట్టూ కరెంట్ పెడితే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై వెంకట్ రెడ్డి




**సిర్గాపూర్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి) :**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రం, మండల పరిధిలోని రైతులకు, ప్రజలకు ఎస్సై వెంకట్ రెడ్డి ముందస్తు సూచన ఎవరైనా జొన్న చేనుకు, శేనుగా, కుసుమ, ఇతర పంటకు పందులు, కోతులు, ఏ ఇతర జంతువులు వచ్చి పంట నష్టం చేస్తున్నాయని చేను చుట్టూ కరెంట్ వైర్ పెట్టి దానికి కరెంట్ సప్లై ఇస్తున్నారు. కానీ దాని వల్ల ఎవరైనా తెలియని వ్యక్తులు లేదా పశువులు గానీ వెళ్లి కరెంట్ షాక్ తగిలి చనిపోయే ప్రమాదం ఉంది. కరెంట్ సప్లైకి కూడా అంతరాయం ఏర్పడుతుంది. గతంలో పంటకు కరెంట్ పెట్టడం వల్ల కరెంట్ షాక్ తగలి చనిపోయి జైలుకు కూడా వెళ్లిన వారు ఉన్నారు. కావున ఎవరైనా ఇలాంటి చర్యలకు పల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పంట రక్షనకొరకు ప్రత్యామ్నాయం చేసుకోవాలి గానీ కరెంట్ పెడితే కేసు నమోదు చేసి జైలుకే పంపించడం జరుగుతుంది ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు.

# ఢిల్లీ అంతర్జాతీయ సదస్సు లో అనుభవాలను పంచిన

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ (ప్రజాజ్యోతి ) 11 ఫిబ్రవరి- 25,**

ఢిల్లీలో జరిగిన తదుపరి తరం పరిపాలనా సంస్కరణల అంతర్జాతీయ సదస్సుకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ప్రత్యేక ఆహ్వానం అందింది. జిల్లా కలెక్టర్ గా మూడు జిల్లాల్లో పనిచేసిన పాలనాపరమైన అనుభవాలను దేశ విదేశీ ప్రతినిధులతో పంచుకున్నారు . మంగళవారం ఢిల్లీలో ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ సైన్సెస్ (IIAS) మరియు భారత ప్రభుత్వ ఆధీనం లోని పరిపాలనా సంస్కరణల విభాగం (DARPG) సంయుక్తంగా నిర్వహించిన తదుపరి తరం పరిపాలనా సంస్కరణల సదస్సుకు కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక ఆహ్వానితునిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ సదస్సులో పాల్గొన్న దేశ విదేశ ప్రతినిదుల తో తదుపరి తరం పరిపాలనపై ,గత నాలుగు సంవత్సరాలలో మూడు జిల్లాల్లో కలెక్టర్ గా పాలనా పరంగా గుడ్ గవర్నెన్స్ లో తన అనుభవాలను పంచుకున్నారు . ఆలాగే ఇతర దేశాలలోని పరిపాలన సంస్కరణల గురించి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో దేశ విధేశల పరిపాలన సంబందిత ప్రతినిదులు హాజరయ్యారు.

## మూడో త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన గుజరాత్ ఇంజెక్ట్

**ముషీరాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :**

దేశంలోని వ్యవసాయ ఉత్పత్తుల రంగంలో ప్రముఖ సంస్థ అయిన గుజరాత్ ఇంజెక్ట్(కేరళ) లిమిటెడ్ ఆర్థిక సం.లోని మొదటి తొమ్మిది నెలల్లో కంపెనీ అసాధారణమైన ప్రదర్శనను కనబరిచిందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ కంపెనీ పెద్ద ఎత్తున కూరగాయలు, పండ్ల వ్యాపారం నిర్వహిస్తుందన్నారు. ఇది నేరుగా రైతుల నుండి తాజా పంటలను కొనుగోలు చేసి, అత్యుత్తమ నాణ్యత, తాజాదనం, నష్టం లేకుండా సరఫరా గొలుసును నిర్వహిస్తూ వాటిని వ్యాపారులకు అందిస్తుందన్నారు. కంపెనీ ఆదాయం రూ.36.96 లక్షల నుండి రూ1,480.86 లక్షలకు పెరిగి 2,007 శాతం వృద్ధిని సాధించిందన్నారు. అలాగే, నికర లాభం రూ4.48 లక్షల నుండి 3,906 శాతం పెరిగి రూ94.40 లక్షలకు చేరుకుందన్నారు. 2024-25 ఆర్థిక సం. తొమ్మిది నెలల ముగింపు నాటికి కంపెనీ నికర లాభంగా రూ.94.40 లక్షలను నమోదు చేసిందన్నారు.

GUJARAT INJECT (KERALA) LIMITED

## బీర్ ధరల పెంపును స్వాగతించిన బ్రూవర్స్ అసోసియేషన్

**-పెండింగ్ బకాయిల సమస్యను పరిష్కరించాలని సీఎంకు విజ్ఞప్తి**

**ముషీరాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :**

రాష్ట్రంలో బీర్ పరిశ్రమకు మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ధరల పెరుగుదల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బ్రూవర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(బిఎఐ) బిఎఐ డైరెక్టర్ జనరల్ వినోద్ గిరి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం మీద తమకు పూర్తి నమ్మకం ఉందని, బీర్ పరిశ్రమకు చెందిన పాత బకాయిల సమస్యను పరిష్కరించాలని సీఎం ఎ.రేవంత్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత జూలైలో ఏర్పాటు చేసిన ధరల స్థిరీకరణ కమిటీ సిఫారసులకు అనుగుణంగా బీరు సరఫరాదారుల ధరలను పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతించిందన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక వంటి పెట్టుబడి అనుకూల రాష్ట్రాలు చేసే విధంగా కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను వారు కోరుకున్న విధంగా ప్రభుత్వం అనుమతించాలని కోరారు. మార్కెట్ శక్తుల నేతృత్వంలోని వ్యవస్థ ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూర్చే అత్యంత సమర్థవంతమైన వ్యవస్థ, దాని కోసం మేము ప్రభుత్వాన్ని నిమగ్నం చేస్తామని తెలిపారు.

## మధుర చౌహాన్ కు బెస్ట్ ప్రజెంటేషన్ స్పీకర్ అవార్డు



**సిర్గాపూర్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని టీజీ.టీ.డబ్ల్యూ.యు.ఆర్.జె.సీ గురుకులంలో పార్ట్ టైం లెక్చరర్ గా పనిచేస్తున్న మధుర చౌహాన్ గంపా నాగేశ్వర్ రావ్ స్థాపించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్ బంధం రావూరి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ 189వ బ్యాచ్ ట్రైనింగ్ హైదరాబాద్ లోని మినర్వా గ్రాండ్ స్టార్ హోటల్లో ఫిబ్రవరి 8, 9, రెండు రోజుల పాటు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ స్కిల్స్ నేర్పించారు. కార్యక్రమంలో మధురా చౌహాన్ ట్రైనింగ్లో పాల్గొన్న 37 మందిలో బెస్ట్ ప్రజెంటేషన్ స్పీకర్ గా సెలెక్ట్ కావడంతో ఇంపాక్ట్ నిర్వాహకుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మధుర చౌహాన్ మాట్లాడుతూ...ఇంపాక్ట్ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో స్టూడెంట్స్ ను మోటివేషన్ చేస్తానన్నారు.

# డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ సేవలు ఎనలేనివి

**-ఘనంగా సన్మానించిన ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.కుమార్ ములుగారం**

**ముషీరాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :**

గత 40 ఏళ్లుగా శాంతి, పర్యావరణ పరిరక్షణ, మాదకద్రవ్యాల వ్యతిరేకం, గుట్కా, పాన్ మసాలా సిగరెట్, క్యాన్సర్ నివారణ, క్షయ, కిడ్నీ, గుండె ,జాతీయ సమైక్యత, మతసామరస్యం, యువజన విద్యార్థి సంక్షేమ అభివృద్ధికై కృషి చేస్తున్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డా.రాజనారాయణ ముదిరాజ్ సేవలు ఎనలేనిమని ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.కుమార్ ములుగారం ఘనంగా అన్నారు. ఇటీవల యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్స్(అమెరికా) నుండి అవార్డు పొందినందుకు శాలువా, జ్ఞాపిక తో ఘనంగా సన్మానించారు. ఒకవైపు ప్రభుత్వ విధి నిర్వహణ కొనసాగిస్తూనే మరోవైపు స్వచ్ఛంద సేవను స్థాపించి సామాజిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం హర్షనీయం అన్నారు. తమ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు నిరుపేదలకు అందేటట్టు చేస్తున్న కృషిని గుర్తించి రాష్ట్ర సీఎంలు, గవర్నర్లు, హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర ,రాష్ట్ర మంత్రులతో పాటు మేధావులు, ఎన్నో సంవత్సరాల ద్వారా అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా జస్టిస్ వామన్ రావు, ప్రొ.సూర్య ధనంజయ్, ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, డా.శోభనాదేశ్ పాండే, తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధికారులు, డాక్టర్ రవితేజ, ఓయూ ప్రొఫెసర్లు, మేజర్ డాక్టర్ డి.జయసుధ, విద్యావేత్తలు డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, ఇట్టా ఉదయశ్రీ రెడ్డి, అమెరికాకు చెందిన ఫరూక్ అలీ ఖాన్, విద్యావేత్త డా.అక్తర్ అలీ లు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



# నేడే శివ పార్వతుల కల్యాణం

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 11:**

శివ్వంపేట గ్రామంలో అతి పురాతనమైన హరిహర మల్లికార్జున స్వామి దేవాలయం ఉన్నది.ఈ శివాలయంలో బుధవారం ఉదయం 9 గంటలకు వైభవోపేతంగా శివ పార్వతుల కల్యాణం జరిపించడం జరుగుతుందని శివ గురుస్వామి గణేష్ గౌడ్,రాజు లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూజది కత్నవులకు సంబంధించిన వివరాలను సోమవారం వెల్లడించారు. బుధవారం ఉదయం 9 గంటలకు శివ పార్వతుల కల్యాణం, తదుపరి పంచామృత రుద్రాభిషేకం, ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ, చివరగా భక్తులకు తీర్థ ప్రసాద వితరణలతో పాటు అన్నదానం చేయడం జరుగుతుంది. ఈ శివపార్వతుల కళ్యాణానికి శివస్వాములు,భక్తులు, అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ జగత్తుకే తల్లి తండ్రులైన శివ పార్వతుల కల్యాణాన్ని కన్నులరా తిలకించి,తీర్థ ప్రసాదాలతో పాటు అన్న భిక్షనూ స్వీకరించి,శివ పార్వతుల కృపాకు పాత్రులు కాగాలరనీ వారు కోరారు.ఈ కార్యక్రమాలకు ఆహ్వానించువారు కొడకంచి స్వాతి గణేష్ గౌడ్,వజ్ఞ వినోద రాజు, శివ స్వాములు దంపతులు తదితరులు ఉన్నారు. ముస్తాబైన శివాలయం మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామంలో ఉన్న పురాతన శివాలయంలో బుధవారం జరగనున్న శివపార్వతుల కళ్యాణం కోసం ఆలయ ప్రాంగణాలు పరిశుభ్రంగా తీర్చిదిద్ది,ఆలయ మొత్తం పెయింటింగ్ పనులు పూర్తి చేశారు.అలాగే చలువ పందిర్లు, కళ్యాణ మండపాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు.



# కొండేరు గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ వహించిన ఎస్ఐలు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 11:**

అలంపూర్ నియోజకవర్గ ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో జిల్లా ఎస్పీ,డిఎస్పి,సీఐ ఆదేశాల మేరకు 10వ తేదీన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో నిర్వహించడం జరిగింది ఇట్టి ప్రోగ్రాంలో60 బైకులు 10 ఆటోలు పట్టుకొని వాటి పేపర్లు పరిశీలించి వారికి ఆపచెప్పడం జరిగింది. మరియు డీఎస్పిమాట్లాడుతూ..సైయిబార్ నేరాగాలు ఆన్లైన్ ద్వారా ఫోన్ చేసి ఏవేవో చెప్పడం జరుగుతుంది లాంటివి ఎవరికి ఎవరు కూడా సమాధానం ఇవ్వకండి తనం ఇచ్చినట్లయితే సైబర్ నేరగాలలు మీ అకౌంట్లో నుండి డబ్బులు దోచుకోవడం జరుగుతుంది.మరియు యువకులైనట్టు వారు ఆన్లైన్ గేమ్లు ఆడుతూ వేలకు వేలకు డబ్బులు పోగొట్టుకోవడం మంచిది కాదు ఆ తర్వాత మీ జీవితాలే నాశనం అయితది యువకులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఒక స్థాయిలో ఉండే విధంగా చూచుకోవాలని యువకులకు సూచించడం జరిగింది. మరియు అనేకమైన విషయాలు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు ఇటిక్యాల ఎస్ఐ కోదండపురం ఎస్ఐ అల్లంపూర్ ఎస్ ఐ, ఉండవెల్లి ఎస్ఐ, మరియు కానిస్టేబులు ఇతరులు పాల్గొన్నారు.

# దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆదర్శప్రాయుడు

**- బిజెపి నేత డాక్టర్ వైభవ్ రెడ్డి**
**- దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన బిజెపి నాయకులు**

**చేవెళ్ల ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):**

ఏకాత్మతా మానవాతావాద సిద్ధాంత కర్త,అంత్యోదయ స్ఫూర్తి ప్రధాత పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో దీన్ దయాళ్ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డిమాట్లాడుతూ... దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆదర్శప్రాయుడని స్ఫూర్తి ప్రదాత అని తెలిపారు. చిన్నతనం నుండి చివరి వరకూ తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న మహనీయుడు దీన్ దయాళ్ ఉపాధ్యాయ అన్నారు. ప్రభుత్వం యొక్క ఫలాలు సమాజంలోని చిట్టచివరి వ్యక్తి వరకూ చేరాలని పరితపించిన వ్యక్తి దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని అన్నారు. అధికారం ఏ ఒక్కరి చేతుల్లో బందీ కాకూడదని, జిల్లా స్థాయిలో, పంచాయతీల స్థాయిలో కొన్ని అధికారాలు ఉండాలని అధికార వికేంద్రీకరణను కోరుకున్న వ్యక్తి దీన్ దయాళ్ అని చెప్పారు. ఇలా అధికారం వికేంద్రీకరణ జరిగిన,దేశం దగ్గరికి వచ్చేసరికి ప్రతి ఒక్కరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. అలాంటి ఉన్నతమైన వారి సిద్ధాంతాలను భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతాలుగా మలచుకొని ముందుకు సాగుతోందని అన్నారు. అందుకే దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం కూడా అంత్యోదయ స్ఫూర్తితో



ప్రభుత్వం యొక్క అభివృద్ధి ఫలాలను నేరుగా ప్రజలకే చేరవేస్తోందని అన్నారు. దీన్ దయాళ్ కలలను బిజెపి సాకారం చేసుందని, ఆ దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఈ సందర్భంగా స్వావలంబన సమిళిత సంపన్న దేశం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం ద్వారా ఆయన వారసత్వాన్ని గుర్తించుకుంటారని వారిని గౌరవించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్, చేగురి ప్రవీణ్ రెడ్డి, జి శ్రీనివాస్ రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, మల్గారి భార్గవ్ రెడ్డి, అభిలాష్ బాబు, అభిషేకర్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, ప్రకాష్, హర్షిత్, దామోదర్ చారి, త్రినేత్ర, శేఖర్, శ్రీతం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదలకు అభివృద్ధి

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కేశంపేట ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**

ఎస్సీ వర్గీకరణ బిసి కుల గణన సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలో మంగళవారం ఎస్సీ కాలనీలోని హనుమాన్ దేవాలయం నుండి విజయోత్సవ సంబరాల ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం అధ్యక్షతనలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు బిసి కులగనన ఎస్సీ వర్గీకరణ సందర్భంగా ఎస్సీ వాడలోని హనుమాన్ దేవాలయం నుండి పార్టీ కార్యకర్తలు ప్రజలు డప్పు మేళాలతో నృత్యాలు చేసుకుంటూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు కేశంపేట మెన్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అంబేద్కర్ మెయిన్ చౌరస్తాలో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పది హామీల గూర్చి వివరించారు ఇచ్చిన పది హామీలలో ఆరు హామీలను అమలు చేసిందని మరికొన్ని రోజుల్లో ఆ హామీలను కూడా ఇస్తుందని ఆయన అన్నారు ప్రతి రేషన్ కార్డు ఉన్న వ్యక్తికి ఆరు కిలోల సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలన చేసి వరగబెట్టింది ఏమీ లేదని ఆయన మండిపడ్డారు అప్పులు చేసిందే తప్ప ప్రజలకు చేసిన మేలు ఏం లేదని గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలన చేసి ప్రజలకు ఇల్లు కట్టిస్తామని చెప్పి ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరముల కాలంలో దోచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు బీసీ కులగణన ఎస్సీ వర్గీకరణ కు ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడైనా ఎస్సీ వర్గీకరణపై గాని బిసి కులగన్న పై



గాని చేద్దామన్న ఆలోచన ఆ ప్రభుత్వం ఎన్నడు చేయలేదు అన్నారు చేయకపోవడమే కాక 70 వేల కోట్లు అప్పు చేసి పోయిందన్నారు అంబేద్కర్ ఆశించిన విధంగా ఈరోజు బడుగు బలహీన వర్గాల వారు ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నారు అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతు బిడ్డలు ఓట్లు వేసి గెలిపించుకున్నారని ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ఆయన అన్నారు బీసీ కులగలను ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత రాహుల్ గాంధీకే దక్కుతుందని కొని ఆడారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వరప్ప మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం సీనియర్ నాయకులు పల్లె ఆనంద్ కుమార్ కాంగ్రెస్ నాయకులు వై భాస్కర్ రెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హన్మగల రమేష మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు అంగు నూరి విశ్వం రావుల పెంటయ్య గోపాల్ ముదిరాజ్ కోడూరి పర్వతాలు సుందరయ్య లక్ష్మయ్య నరసింహ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# నూతన యు డి ఐ డి. సేవలను సద్వినియోగం చేసుకోండి

**-ఈడీఎం ఉదయ్ కుమార్**



**కల్హే ర్. 11. ఫిబ్రవరి ప్రజాజ్యోతి...**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ మండల లలోని మీసేవలో కేంద్రాలలో నూతనంగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డు,యూడీఐడీ సేవలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా ఈ.డీ.ఎం.ఉదయ్ కుమార్ అన్నారు.మంగళవారం ఈ.డీ.ఎం. మరియు మేనేజర్ ప్రదీప్ తో కలసి మీసేవ కేంద్రాలను ఆకస్మింగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మీసేవ నిర్వాహకులు వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాలని,నిర్ణీత ధర తీసుకోవాలన్నారు. సకాలంలో వినియోగదారులకు స్వచ్ఛమైన సేవ అందించాలని వేసవి కాలం రానున్న దృష్ట్యా వినియోగదారుల కోసం మంచినీటి సౌకర్యం కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు. నూతనంగా వచ్చిన రేషన్ కార్డు, యూడీఐడీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు

# తాళ్లగూడలో ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్టాపన..!

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**నందిగామ, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**

నందిగామ మండల పరిధిలోని తాళ్లగూడ గ్రామం హనుమాన్ దేవాలయ ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, మాజీ ఎంపిటిసి కుమార్ గౌడ్, యాదగిరి, సత్తయ్య, ప్రవీణ్, దేవేందర్, గోవింద్, వెంకటేష్, రవి, యాదయ్య, కుమార్, శ్రీకాంత్, నరసింహా, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సు, ఇన్నోవా కారు ఢీకొని గాయాలు..!



నందిగామ, ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):

నందిగామ మండల కేంద్రంలోని నూజివీడు కంపెనీ సమీపంలో ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుండి షాద్నగర్ వెళ్తుండగా ఇన్నోవా కారును ఆర్టీసీ బస్సు ఢీకొని పలువురికి గాయాలు అయ్యాయి. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా నడపడం వలన ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు తెలిపారు. ఇన్నోవా కారు పరిగి ఆర్టీవో దిగా తెలిసింది పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## షాబాద్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన మధుసుధన్ రెడ్డి,కావలి చంద్రశేఖర్,పీసరి సురేందర్ రెడ్డి





షాబాద్ నవంబర్ 11(ప్రజాజ్యోతి )

మండలంలో వివిధ గ్రామాలలో సి ఆర్ ఆర్ నిధులతో మంజూరైన సిసి రోడ్ల భూమి పూజలో భాగంగా హైతాబాద్ గ్రామంలో 10 లక్షలు, పెద్దవేడు గ్రామంలో 35 లక్షలు, నాన్ ధారా?స్నేట్ గ్రామంలో 5 లక్షలు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మధుసూదన్ రెడ్డి భూమి పూజ చేయడజరిగింది.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ,మాజీ సర్పంచులు, మొహమ్మద్ ఖాజామీయా పటేల్, జనార్దన్ రెడ్డి ,శ్రీనివాస్ గౌడ్, లింగం, శేఖర్ రెడ్డి ,నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు వెంకట్ రెడ్డి, కుమ్మరి చెన్నయ్య, మాజీ ఉపసర్పంచ్ నారాయణరెడ్డి నాయకులు అత్తిలి శ్రీనివాస రెడ్డి , సుభాష్ రెడ్డి, శేఖర్, కిషోర్ నాయక్, వెంకట్ రెడ్డి ,మల్లెడ్డి ,ఎండి బురాన్,దస్తగిరి, కృష్ణ, యాదయ్య, ప్రవీణ్ , శ్రీరాములు, నర్సింలు ,శేఖర్ రెడ్డి ,పద్మా రెడ్డి, సర్దానగర్ డైరెక్టర్ నర్సింలు గౌడ్, టేకులపల్లి రాఘవేంద్ర స్వామి, రవి, ఆయా గ్రామాల గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఎన్కేపల్లి గ్రామంలో ఘనంగా శివ స్వాముల పడిపూజ







- ముడిమ్యాల సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పడిపూజ
- శివనామ స్మరణతో మార్మోగిన ఎన్కేపల్లి

చేవెళ్ల ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):

హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఎన్కేపల్లి గ్రామం మార్మోగింది. చేవెళ్ల మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో శివస్వామి మహాపడిపూజ కన్నుల పండుగగా సాగింది. గోనె ప్రతాప్ రెడ్డి దంపతులు ఉదయం నుంచి గణపతి పూజ చేసి శివుడికి ప్రత్యేక అర్చన అభిషేకాలు నిర్వహించి రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 12 మెట్లకు పూలు, పండ్లతో అలంకరించి పడిని కాల్చి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శివ స్వాములు పడిపూజలో పాల్గొని శివనామస్మరణాన్ని జపించారు. పడిపూజ సందర్భంగా భక్తి గీతాలు, భజనలు నిర్వహించారు.అనంతరం భక్తులకు, స్వాములకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ వెంకట్ రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు మాజీ సర్పంచులు లొంక శ్రీనివాస్ గౌడ్, పడాల ప్రభాకర్, చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, శివస్వాములు మహేందర్, శ్రీనివాస్ గౌడ్, బుచ్చిరెడ్డి, గ్రామస్తులు మహేందర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, ముకుంద్ రెడ్డి, రాజిరెడ్డి, కాంత్ రెడ్డి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ఇండ్ల మంజూరీకై చర్యలు



- రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):

అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇండ్ల మంజూరీకై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహానికి శాసనసభ సభాపతి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణం చేసుకునేందుకు పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. ముందుగా రాష్ట్రంలోని అతి నిరుపేదలైన ప్రజలకు మొదటి విడతగా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో ప్రాధాన్యత క్రమంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందిస్తూ ...ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. రెండో విడతలో బండలు కలిగి ఉన్న ఇండ్లను గుర్తించి అట్టివారికి కూడా ప్రభుత్వం సహాయం చేస్తుందని ఆయన తెలిపారు. ఇండ్ల కోసం ఎంపిక చేసే లబ్దిదారుల విషయం లో ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన వారిని ఎంపిక చేసి లబ్ధి చేకూరే విధంగా అధికారులు, నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సభాపతి సూచించారు. భూమి పూజ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణయ్య, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టిఏ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలపై శిక్షణ తరగతులు





**-ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా అధికారులు సిద్ధంగా ఉండాలి**

**-తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**

**తాండూర్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి:-**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అధికారులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. మంగళవారం రోజు తాండూరు మండల పరిషత్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల విధులు నిర్వహించే స్టేజ్ వన్ స్టేజ్ 2 అధికారుల శిక్షణ కార్యక్రమానికి తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ బాధ్యతలు నిర్వహించే స్టేజి వన్ స్టేజ్ టు అధికారులు ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా కూడ అప్పగించిన బాధ్యతలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జెడ్పిటిసి ఎంపిటిసి, సర్పంచుల నామినేషన్ల ప్రక్రియ గుర్తుల కేటాయింపు పోలింగ్ బూతుల నిర్వహణ వంటి బాధ్యతలు ఉంటాయని చెప్పారు. ఈ శిక్షణ తరగతులలో ఎంపీడీవో విశ్వప్రసాద్ ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు ఉన్నారు.

# సురక్షితమైన ప్రయాణం కోసమే బెల్కటూర్ వంతెన నిర్మాణం

**-మాట ఇస్తే తప్పని నాయకుడు మనోహరన్న**

**-తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుపాకుల అనిల్**

**తాండూర్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి:-**

తాండూర్ మండలం బెల్కటూర్ గ్రామ శివారులో గల నదిలో నిర్మిస్తున్న వంతెన నిర్మాణంతో ప్రజల కల సహకారం అవుతుందని తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుపాకుల అనిల్ గుర్తు చేశారు. గత ఎడాది ఎన్నికల సమయంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు బెల్కటూరు వద్దగల నదిపై వంతెన నిర్మాణం పనులు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. వంతెన నిర్మాణం పనులపై కరన్ కోట్, ఓగిపూర్, చంద్రవంచ, చిట్టి ఘణాపూర్, బెల్కటూరు గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుపాకుల అనిల్ కుమార్, మండల ప్రెసిడెంట్ సుధాకర్, సునీల్ ,సుధీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ గత దశాబ్దాలుగా వంతెన నిర్మాణం పనులు చేపట్టాలని తాండూరు పర్యటనకు వచ్చిన మంత్రులతో పాటు ప్రతినిత్యం వహించిన ఎమ్మెల్యేలకు విన్నవించిన ఫలితం లేకపోయిందని గుర్తు చేశారు. మాట ఇస్తే తప్ప నీ వ్యక్తిగా ముద్ర పడ్డ నాయకుడు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వంతెన నిర్మాణం పనులు పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టారన్నారు. ఎంతోమంది పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ప్రజలు ప్రజాప్రతినిధులు ధర్నాలు రాస్తారోకోలు చేసిన ఫలించలేని వంతెన



నిర్మాణం పనులు మాట ఇచ్చిన ఏడాదిలోపే పనులు ప్రారంభించిన నాయకుడు మనోహర్ రెడ్డి అన్నారు. ఈ వంతెన నిర్మాణం పూర్తి అయిన తరువాత కూడా ఎన్ని తరాలు మారినా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేరు గుర్తుంటుందన్నారు. ఇకపై కర్ణాటక రాష్ట్రంతో పాటు ఓగిపూర్,కరణ్ కోట్, చంద్రవంచ,చిట్టి ఘనపూర్, బెల్కటూర్, వీరారెడ్డిపల్లి, వంటి మరికొన్ని గ్రామాల ప్రజల రాకపోకలు సుఖాంతమైన ప్రయాణం సాగుతుందన్నారు. వంతెన నిర్మాణం పనులను మంగళవారం రోజు యూత్ కాంగ్రెస్ బృందం పరిశీలించింది

# స్థానిక ఎన్నికలకు పోలింగ్ సిబ్బందికి శిక్షణ

**పరిగి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**

పరిగి అసెంబ్లీ నియోజకవర్గం లోని ఐదు మండలాల స్టేజ్ వన్ అలాగే స్టేజ్ టు ఆఫీసర్లకు నస్కల్ రైతు వేదికలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పరిగి తోపాటు పూడూరు మండలాలు, మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు దోమ కులకచర్ల అలాగే చౌడాపూర్ మండలాల స్టేజ్ వన్ స్టేజ్ టు అధికారులకు వికారాబాద్ జిల్లా టిఓటిలు ఏం గోపాల్ జిహెచ్చ్యం, యం అంజయ్య జిహెచ్చ్యం, బి కృష్ణారెడ్డి జిహెచ్చ్యం శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఆర్డీవో వాసు చంద్ర , డిపిఓ జయసుధ, పరిగి ఎంపీడీవో ఏం.ఏ కరీం, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓ లు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



**నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి):**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతంపై చర్చించారు. రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ,జెడ్పిటిసి, ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరవేసేందుకు పార్టీని ప్రతిష్టము చేయాలని కేటీఆర్ నాయకులకు సూచించి కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టి అభ్యర్థులను బరిలో దింపాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశించారని మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్ మాజి జడ్పీటీసీ మనోహర్ రెడ్డి తెలిపారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మన్ సంపత్ గౌడ్,నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యంరావు, సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవ ఆలయంలో ప్రత్యేక సింధూర పూజలు

**రామారెడ్డి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**



రామారెడ్డి మండల కేంద్రంలోని ఇరు గ్రామాలు ఈసన్నపల్లి, రామారెడ్డి, లో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలువబడుతూ భక్తులకు కొలిచిన వారికి కొంగు బంగారం గా మహా పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో స్వామివారికి సింధూర పూజలు పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు స్వామివారికి సేవకు పాత్రులు అవడం వలన ఆలయ సిబ్బంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామి వారిని పూలమాలతో అలంకరించి ప్రత్యేక పూజలను జరిపించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్, ఆర్యవైశ్య సత్రం చైర్మన్ గంజి సతీష్ గుప్తా, ఆర్యవైశ్య రాజకీయ విభాగం ప్రతినిధి పడిగల శ్రీనివాస్, కిరణ్ కుమార్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గరిపల్లి శ్రీనివాస్, ఆలయ ఈవో ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నాణ్యత పై?

**-ఆర్గొండ గ్రామస్తుల ఆందోళన**

**రాజంపేట ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని ఆర్గొండ గ్రామంలో ఎస్సీ కాలనీలో నిర్మించిన సీసీ రోడ్డు నాణ్యత విషయంలో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తైన తర్వాత క్యూరింగ్ ప్రక్రియ సరిగా జరగకపోవడంతో, రోడ్డు మిశ్రమం పూర్తిగా గట్టిపడక ముందే పగుళ్లు ఏర్పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణం తర్వాత, రోడ్డుపై నీటిని పాతి కొన్ని రోజుల పాటు తడిగా ఉంచే క్యూరింగ్ ప్రక్రియ పూర్తిగా పాటించకపోవడం వల్ల, రోడ్డు మిశ్రమం బలహీనపడుతుందని ఇంజనీరింగ్ నిపుణులు తెలిపారు. ఈ ప్రక్రియ లేకుండా రోడ్డు త్వరగా పగుళ్లు ఏర్పడి, ప్రజల డబ్బు వృధా అయ్యే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అనే ఆరోపణ: గ్రామస్థుల అభిప్రాయం ప్రకారం, సంబంధిత శాఖ అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షణ చేయకపోవడం వల్లనే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఈ రోడ్డు తక్కువ సమయంలోనే దెబ్బతింటే, ఇది ప్రజాధనానికి వ్యర్థమవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నాణ్యతను పరిశీలించి, తగిన సరిదిద్దు




చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. సకాలంలో చర్యలు తీసుకోకపోతే, రాబోయే కాలంలో రోడ్డు మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని వారు తెలిపారు. ఈ సమస్యను తక్షణం పరిష్కరించడానికి అధికారులు జరిగే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# విద్యార్థులు ఒత్తిడి లేని వాతావరణాన్ని అలవర్చుకోవాలి



**-సైకియాట్రిస్ట్ డాక్టర్ జి రమణ**

**-ఆరోగ్య కేంద్రం డాక్టర్ సురేష్**

**రామారెడ్డి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**

యుక్త వయస్సు దశలో వచ్చే అవరోధాలను అధిగమిస్తేనే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటాం అని వైద్యులు విద్యార్థులకు సూచించారు. రామారెడ్డి కస్తూరిబా పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మానసిక ఆరోగ్య కార్యక్రమంలో న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ జి.రమణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సురేష్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ జి రమణ మాట్లాడుతూ విద్యార్థి దశలో ముఖ్యంగా ఇంటర్ పదవ తరగతి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ క్రమంలోనే వచ్చే అవరోధాలను అధిగమించాలని అందుకు తగినవిధంగా మానసిక ఒత్తిడి లేకుండా క్రమపద్ధతిలో అధ్యాపకులు చెప్పిన విధంగా చదవాలని అన్నారు. ఈ దశలో విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి



వెళ్లవద్దని, మొబైల్ ఫోన్ వినియోగం సమాచారం కోసం మాత్రమే వినియోగించాలని, వినోదం కోసం ఏ మాత్రం ఉపయోగించరాదని సూచించారు. పరీక్షల కాలంలో విద్యార్థులకు మానసిక సమస్యలు ఎక్కువగా వస్తాయని వణకడం, బయపడిపోవడం, వాంతులు రావడం లాంటివి జరుగుతాయని, ఏం చేయలేని స్థితిలో ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలు దరి చేరతాయని వాటిని అధిగమించడానికి రోజూ చదవడానికి సమయం కేటాయించాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలు చేరుకుంటారని విద్యార్థులకు తెలిపారు. అంతే కాకుండా ప్రేమ విషయాలు ఈ వయసులో వచ్చే ఆకర్షణలు మాత్రమేనని క్షణికావేశాలకు పోకూడదని చెప్పారు. అంతకు ముందు సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా రాహుల్ మాట్లాడుతూ మానసిక సమస్యలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టెలి మానస్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416ని 24గం.లు అందుబాటులో వుంటుందని ఏ విధమైన మానసిక సమస్యలకు కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. అనంతరం డా.సురేష్ మాట్లాడుతూ ఎక్జామ్స్ ముందు ఎలాంటి ఆందోళనకు లోనుకాకుండా చూసుకోవాలని పిల్లలకు మనో ధైర్యాన్ని కల్పించారు. డా, రమణ చూసించిన చూచనలు పాటించి మంచి ప్రతిభ చూపాలని తెలిపారు కార్యక్రమంలో ఫీం, కే జి వి బి స్పెషల్ ఆఫీసర్ వనిత, ఏ ఎన్ ఎం రజిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

**-మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి**



**రామారెడ్డి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**

పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి ని కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున భారీ మెజారిటీతో గెలుపొందించాలని మంగళవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ నిర్మూలనకు 54 వేల ఉద్యోగాలను నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టభద్రులంతా నరేందర్ రెడ్డి కి అమూల్యమైన ఓటు వేసి గెలిపిద్దామని సూచించారు.

## హెూటల్ యజమానులు నేరుగా వ్యవసాయ దారుల ద్వారా కూరగాయలు కొనుగోలు చేయాలి

**-తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :**

హెూటల్ పరిశ్రమ వారు నేరుగా వ్యవసాయదారులద్వారా కూరగాయలు ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. తద్వారా ఇటు రైతులకు అటు హెూటల్ యాజమాన్యాలకు ఎక్కువ లబ్ధి చేకూరడంతో పాటు కల్తీ లేని ఆహార పదార్థాలు లభిస్తాయని పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ ఆరో ఫేస్ లో నూతనంగా ఏర్పాటుచేసిన లెమన్ రిడ్జ్ హెూటల్, రెస్టారెంట్ ను ఆయన సోమవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు ఎవరు ఇంట్లో వంట చేసే పరిస్థితి లేదని అందరూ హెూటల్స్ పైనే ఆధారపడే పరిస్థితి నెలకొంది అన్నారు. రమేష్ మాట్లాడుతూ వినియోగదారుల మనసు చూర గొన్నప్పుడే ఏ వ్యాపారమైన విజయవంతమవుతుందని రమేష్ పేర్కొన్నారు. వినియోగదారుల అభిరుచి మేరకు తమ వ్యాపార నిర్వహణ ఉంటుందని హెూటల్ నిర్వాహకుడు వెంకటనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, సుధాకర్ ,ప్రకాష్ , మద్దూరి రాము, అరుణ్, ఫణి కుమార్, శివ చౌదరి, అజాచ్, సంధ్య ,వనజ, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 90 శాతం పనులు పూర్తి అయ్యాయన్న ఎమ్మెల్యే

**-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60% పనులే పూర్తయ్యాయి అనడం విడ్డూరం**

**-కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపైన కాంగ్రెస్ నేతల ఆగ్రహం**




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :** గత ఎన్నికల ముందు 90 శాతం పనులు పూర్తి అయినాయని చెప్పుకొచ్చిన ఎమ్మెల్యే ఇప్పుడు 60 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మతి భ్రమిస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఆగ్రహించారు. మంగళవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో లేనప్పుడు మరో మాట మాట్లాడడం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అలవాటుగా మారిందని అన్నారు. ముఖ్యంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి ఎన్నికల చివరి దశలో తన నియోజకవర్గంలో దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయని అనేక సందర్భాల్లో, అనేక విలేకరుల సమావేశంలో, అనేక బహిరంగ సభల్లో మాట్లాడడం జరిగిందని గుర్తు చేశారు. మరి ఈనాడు 60 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని తగ్గించి చెప్పడంలో ఎమ్మెల్యే ఆంతర్యం ఏమిటో నియోజకవర్గ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మీద బురద జల్లడమే తన లక్ష్యంగా పెట్టుకున్నాడని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, కూకట్ పల్లి మున్సిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ ఎం.లక్ష్మయ్య, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, గజానంద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## ఏఎస్సిఇ అంతర్జాతీయ సదస్సులో ప్రతిభ కనబరిచిన హైదరాబాద్ విద్యార్థి



**బాలానగర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :** మహీంద్రా యూనివర్శిటీ విద్యార్థి సుస్థిర స్మార్ట్ నగరాలపై అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో టాప్ ఆనర్స్ గెలుచుకున్నాడని ప్రొఫెసర్ డా. సలాది ఎస్ వీ సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల చండీగఢ్ లో జరిగిన సిఐఎస్సిఎస్ - 2025. అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ (ఏఎస్సిఇ) భాగస్వామ్యంతో సివిల్ ఇంజనీరింగ్ వ్యవస్థాపక కార్యక్రమానికి ప్రసిద్ధి చెందిన పంజాబ్ ఇంజనీరింగ్ కళాశాల (పీఇసీ), సస్టైనబుల్ స్మార్ట్ సిటీస్ (సిఐఎస్ఎస్ - 2025 ) కోసం సవాళ్లు మరియు ఆవిష్కరణలపై వార్షిక అంతర్జాతీయ సదస్సును ఇటీవల నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 7-9 వరకు చండీగఢ్‌లోని నోవాటెల్ హోటల్‌లో జరిగిన ఈ సదస్సులో స్థిరమైన పట్టణాభివృద్ధికి అత్యాధునిక పరిష్కారాలను చర్చించేందుకు ప్రపంచ నిపుణులు, పరిశోధకులు మరియు విధాన నిర్ణేతలు అందరూ ఒకచోట సమావేశమయ్యారు. మూడు రోజుల ఈవెంట్‌లో విభిన్నమైన సాంకేతిక ప్రదర్శనలు మరియు పోస్టర్ సెషన్‌లు ఉన్నాయి. స్థిరమైన స్మార్ట్ సిటీలను నిర్మించడంలో కీలకమైన బహుముఖ సవాళ్లు మరియు ఆవిష్కరణలపై దృష్టి సారించింది. మరింత స్థితిస్థాపకంగా మరియు పర్యావరణ స్పృహతో కూడిన పట్టణ వాతావరణాలను సృష్టించడం కోసం పాల్గొనేవారు సజీవ చర్చలు, అంతర్దృష్టులు మరియు ఉత్తమ అభ్యాసాలను నగరంలోని బాలానగర్ కు చెందిన సొదదాసి రాహుల్ తో పంచుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 296 మంది విద్యార్థులు పాల్గొన్న అత్యంత పోటీతత్వంతో కూడిన విద్యార్థి పేపర్ ప్రెజెంటేషన్ పోటీ ఈ సదస్సులో ముఖ్యాంశం. రాహుల్ సొదదాసి, మహీంద్రా విశ్వవిద్యాలయం నుండి బీ. టెక్ విద్యార్థి, "ఐ-ట్రాకర్‌ని ఉపయోగించి ద్విచక్రవాహనాలలో డ్రైవర్ డిస్ట్రక్షన్‌లను అర్థం చేసుకోవడం" అనే తన తెలివైన పేపర్‌తో బెస్ట్ పేపర్ అవార్డును గెలుచుకున్నాడు. సొదదాసి రాహుల్ ప్రాజెక్ట్, సి. శామ్యూల్ పీటర్ (పరిశోధక పండితుడు)తో సహ-రచయిత మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డా. సలాది ఎస్ వీ సుబ్బారావు మార్గనిర్దేశం చేశారు. ద్విచక్ర వాహన చోదకుల పరధ్యానం యొక్క క్లిష్టమైన సమస్యను ప్రస్తావిస్తుంది. ఐ-ట్రాకింగ్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా, పరిశోధన ఈ పరధ్యానాలను బాగా అర్థం చేసుకోవడం మరియు తగ్గించడం, చివరికి ద్విచక్ర వాహన ప్రయాణికులకు రహదారి భద్రతను మెరుగుపరచడం మరియు ప్రమాదాలను తగ్గించడం ద్వారా మరింత స్థిరమైన సమాజ వాతావరణానికి దోహదం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మహీంద్రా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సలాది సుబ్బారావు రాహుల్, శామ్యూల్‌ల ఘనత పట్ల తన గర్వాన్ని వ్యక్తం చేశారు."ఈ అవార్డు మా విద్యార్థి యొక్క ప్రతిభ, అంకితభావం మరియు వినూత్న స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది" అని అతను చెప్పాడు."మహీంద్రా విశ్వవిద్యాలయంలో సృజనాత్మకత మరియు సమస్య పరిష్కారాన్ని ప్రోత్సహించే వ్యవస్థాపక వాతావరణాన్ని పెంపొందించడానికి మేము అంకితభావంతో ఉన్నామని స్పష్టం చేశారు. ఈ గౌరవనీయమైన ప్రపంచ వేదికపై మా బృందాలు సాధించిన విజయం విద్యలో శ్రేష్ఠత మరియు ఆవిష్కరణల పట్ల మా అచంచలమైన నిబద్ధతను హైలైట్ చేస్తుంది. ఈ సదస్సు సొదదాసి రాహుల్ వంటి విద్యార్థులకు తమ పరిశోధనలను ప్రదర్శించడానికి మరియు స్థిరమైన పట్టణాభివృద్ధిపై ప్రపంచ సంభాషణకు సహకరించడానికి విలువైన వేదికను ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు.

## బర్డ్‌ఫ్లూపై అప్రమత్తమైన తెలంగాణ సర్కార్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):** బర్డ్‌ఫ్లూపై అప్రమత్తమైన తెలంగాణ సర్కార్ బర్డ్‌ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. తెలంగాణ సరిహద్దుల్లో 24 చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసింది. ఏపీ నుంచి తెలంగాణకు వస్తున్న కోళ్ల వాహనాలను అధికారులు వెనక్కి పంపుతున్నారు. రాష్ట్రంలో కొన్ని రోజులు చికెన్ తినవద్దని, జిల్లా కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది.



## సమస్యల పరిష్కారం అభివృద్ధే ధ్యేయం: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంఘం సభ్యులు, మహిళలు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అదే విధంగా పలు శుభకార్యాలు, వివాహ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## తపాస్ పల్లి నీటిని విడుదల చేయాలని వినతి



**ప్రజాజ్యోతి, సిద్దిపేట, కొండపాక :** మండలంలోని 11 గ్రామాల చెరువులకు తపాస్ పల్లి డి4 కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని కోరుతూ మంగళ వారం మర్పడగ, రాంపల్లి గ్రామాల రైతులు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొండపాక మండలంలోని 11 గ్రామాలలో చెరువులను ప్రతి సంవత్సరం నింపేవారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నీటిని విడుదల చేయక పోవడంతో నీటి ఎద్దడిగా మారిందని ఇప్పుడు నీటిని విడుదల చేయకపోతే పంట పొలాలు ఎండిపోయే అవకాశమున్నదన్నారు. రైతుల పక్షాన ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం,ఇరిగేషన్ అధికారులు వెంటనే తపాస్పల్లి నుండి డి 4 కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి చెరువులను నింపాలన్నారు. లేకుంటే కొండపాక మండల అన్ని గ్రామాల రైతులందరితో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరిని ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, మర్పడగ మాజీ సర్పంచ్ ఏమల్ల రాజిరెడ్డి, రాంపల్లి మాజీ సర్పంచ్ చిట్కుల సురేందర్ రెడ్డి, మర్పడగ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెల్లపురం కనకయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ బాల నర్సయ్య బారాస మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ లు రైతులు దున్న సాయిలు, గిరాయిపల్లి యాదగిరి, నర్సింహారెడ్డి, కిష్టయ్య, శ్రీనివాస్ రెడ్డి, కోల ఉపేందర్, కటికే బాలాజీలతో పాటు రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



**ప్రజాజ్యోతి, సిద్ధిపేట, కొండపాక :**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరగటానికి ప్రజలంతా సహకరించాలని, ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని త్రీ టౌన్ సీఐ విద్యా సాగర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామాన్ని సీఐ మంగళ వారం సందర్శించి గ్రామస్తులకు వివిధ అంశాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు ఎక్కువ జరుగుతున్నాయని, వాటి బారిన పడకుండా ఉండాలంటే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఫోన్లకు ఏవైనా అనవసర లింకులు వస్తే క్లిక్ చేయకూడదని, ఎవరైన ఫోన్ చేసి ఓటిపి లు అడిగితే చెప్పకూడదని తెలిపారు. సైబర్ క్రైమ్ కు గురై ఎవరైనా డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే గ్రామంలో ఉన్న ఇతర సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ ల యువత తీవ్రంగా నష్టపోతున్నారని, తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. ఎవరైనా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు అమ్మినా లేదా సేవించినా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాస్, కానిస్టేబుళ్లు అశోక్, నవీన్, సత్తార్, మోహినొద్దిన్ లతో పాటు వివిధ పార్టీల నేతలు, నాయకులు, ప్రజలు పాల్గోన్నారు.

## జీవితం పై విరక్తి చెంది వ్యక్తి ఆత్మ హత్య

**ప్రజా జ్యోతి,సిద్ధిపేట, కొండపాక :**

జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద జరిగింది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ లో నివాసం ఉంటున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన గట్ల శ్రీనివాస్(52) సోమవారం వెలికట్ట అడ్డ రోడ్డు సమీపంలో పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలోకి చేరుకోగా, స్టానికుల సహాయంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సహాయంతో తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించినాడు. మృతుని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎల్లమ్మ దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



**తోగుట ఫిబ్రవరి11( ప్రజాజ్యోతి):**

ఎల్లమ్మ దయతో ప్రజలందరూ సుభక్షంగా ఉండాలనిదుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్ద మాసన్ పల్లి ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఎల్లమ్మ దయతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. అనంతరం %అబంఱ% మండల అధ్యక్షుడు బె జ్జనమైన ప్రవీణ్ జ్యోతి ల కుమార్తె (ఆధ్య )పుట్టి వెంట్రుకల కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తొగుట మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి. తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగాలా సాయి ముదిరాజ్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బెజ్జన మైనఅనిల్.రాములు ప్రశాంత్ అంజి శ్రీను సాజిద్ కొత్తపల్లి రాజు భాను కిషన్ తదితరులు పాల్గొన్నారు

## రామరాజ్యం ముసుగులో చిల్కూర్ ప్రధాన అర్చకుడి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా







**-ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలల్లో నిందితులను కఠినంగా శిక్షించాలి**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**మొయినాబాద్ ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి )**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ టెంపుల్ లో ప్రధాన అర్చకుడి పై జరిగిన దాడిని ఖండిస్తూ సిపిఎం పార్టీ వారికి సంపూర్ణ మద్దతు ఉంటుందని, రామరాజ్య ముసుగులో రౌడీ మూకల దాడిని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన బాలాజీ టెంపుల్ అతి ప్రసిద్ధమైనదని ఆలయ అభివృద్ధి కోసం రంగరాజన్ గారు ఎంతో కృషి చేశారు రంగరాజన్ గారు లౌకికవాది, ప్రజాస్వామ్యవాది పరమత సహనం కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తిపై మతోన్మాదులు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు ముఖ్యంగా రంగరాజన్ పై దాడికి పాల్పడిన వ్యక్తులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలలలోనే కఠిన చర్యలు తీసుకోవాలని పూజారులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మతోన్మాదం పేరుతో దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రంగరాజన్ గారిని పరామర్శించి మద్దతు తెలియజేసిన వారిలో సిపిఎం రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, హిమబిందు, శ్రీరామ్ నాయక్, ఆశయ్య, కోట రమేష్, సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, సామెల్, జగదీష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, సిపిఎం మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్,అరుణ్ కుమార్,తేజ,సిపిఎం మొయినాబాద్ మండల నాయకులు ప్రభుదాస్, రత్నం, శ్రీనివాస్ మొయినాబాద్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి శేఖర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సంజీవ, సందీప్, అంజి, శ్రీశైలం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## రెండు లైన్ల సీసీరోడ్డు పనులు త్వరగా పరిష్కరించాలి

**-వినతి పత్రం అందచేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లని మదీనాగూడ గ్రామంలో గాంధీ బొమ్మ నుండి పోచమ్మ ఆలయం వరకు రెండు లైన్ల రోడ్డు,పోచమ్మ ఆలయం నుండి శ్రీ కృష్ణ ఆలయం వరకు మరియు పోచమ్మ ఆలయం నుండి మల్లన్న స్వామి ఆలయం వరకు ఒక లైన్ రోడ్డు నిర్మాణం చెప్పట్టాలని చందనగర్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డికి ముద్దంగుల మల్లేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య వినతి పత్రం అందజేశారు . సుమారు 15 సంవత్సరాల క్రితం నుండి జాప్యం జరుగుతూ వస్తుంది. వివిధ కారణాలతో రోడ్డు నిర్మాణంలో జరిగిన జాప్యం కారణంగా రాకపోకలకు త్రివ్ర అంతరాయం ఏర్పడుతుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముద్దంగుల మల్లేష్ పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ... ప్రజలు మరి ముఖ్యంగా వాహనదారులకు నిత్యం అవస్థలు తప్పడం లేదన్నారు. ఒకే మార్గంలో వాహనాలు రాకపోకలు సాగించాల్సి రావడం, కొన్నిచోట్ల పనులు జరుగుతున్నా అసంపూర్తిగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అని అన్నారు. ఈ మార్గంలో నిత్యం ప్రయాణించే పాఠశాల బస్సులు, ద్విచక్ర వాహనాలు, కార్లు ట్రాపిక్ లో నిలిచి ఉన్న కాస్త సమయం వృథా అవుతుందని ఆయన వాపోయారు. ముఖ్యంగా ఒక మార్గంలో వెళుతున్న వాహనాలకు రోడ్డు మధ్యలో ఎటువంటి ప్రమాదా హెచ్చరికలు లేక ఎందరో ద్విచక్ష వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రోడ్డు విస్తరణ పనులు చెప్పట్టి తరగతి పెంచి పూర్తి చేయడంతో పాటు వాహనాలు సాఫీగా రాకపోకలు సాగించేలా కనీస ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకి విజ్ఞప్తి చేశారు.దీనిపై ఉప కమిషనర్ మోహన్ రెడ్డి



సానుకూలంగా స్పందించి త్వరలోనే నిర్ణయం తీసుకొని,తగిన విధంగా సమస్యను పరిష్కరిస్తము అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ పక్కి వెంకటయ్య, శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముద్దల మల్లేష్ , సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకునూరు గ్రామాన్ని సందర్శించిన ఎస్ఐ నిరేష్

**చేర్యాల ప్రజాజ్యోతి :**



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి అన్నారు చేర్యాల ఎస్ఐ నిరేష్ఆకునూరు గ్రామాన్ని సందర్శించారుఈ సందర్భంగా ఎస్ఐ నిరేష్ మాట్లాడుతూ గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ ఫ్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.రాబోవు ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ మానస రెడ్డి, పోలీస్ సిబ్బంది ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలి

**-సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**

**చేర్యాల ప్రజాజ్యోతి :**



మద్దూర్ మండలంలోని మర్మాముల గ్రామాన్ని సందర్శించారు చేర్యాల సిఐ శ్రీనుఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడంజరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ ఫ్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.రాబోవు ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం ఉచిత ఇసుక

**- నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**



**వనపర్తి, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో నిర్మించబోయే ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను ఇస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధన మేరకే కాకుండా వారి ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా మరింత పెద్దగా నిర్మించుకోవచ్చునని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు బేస్మెట్ లెవెల్ లో ఫోటోలు అప్లోడ్ కాగానే ప్రభుత్వం లక్ష రూపాయలను మంజూరు చేస్తుందన్నారు. గ్రామాలలో నిరుపేదలైన ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు అవుతుందని ఎవరు అధైర్య పడకూడదని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తాసిల్దార్ ఎంపీడీవో తదిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళా ఆర్థిక స్వావలంబన పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మహిళలంతా ఆర్థిక స్వావలంబన సాధించాలని, తదనుగుణంగానే ప్రభుత్వం మహిళా భాగస్వామ్యంతో అనేక పనులు చేపట్టిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసే కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా 34 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు, 35 మంది ముఖ్యమంత్రి సహాయనిది లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఐదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న జయంతో ముందుకెళుతుందని చెప్పారు. మహిళలంతా ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఇందులో భాగంగానే పాఠశాల విద్యార్థులకు డ్రస్సులను కుట్టే పనులను మహిళలకు అప్పజెప్పడం, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేపట్టడం, మహిళా సంఘాల మహిళల భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. వరి ధాన్యం కొనుగోలులో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం, విద్యార్థులకు మధ్యాహ్న భోజన ఏర్పాటులో మహిళలకే తొలి ప్రాధాన్యం ఇవ్వడం లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## 15న శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయండి

**-బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్ టి సెల్ అధ్యక్షులు రవి నాయక్,**

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 11:**



ఈనెల 15 వ తేదీన శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను మండల ప్రజలు విజయవంతం చేయవలసిందిగా టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఎస్టీ సెల్ అధ్యక్షులు సున్నావత్ రవి నాయక్ మండల పరిధిలోని గిరిజనులకు ఆయన విజ్ఞప్తి చేశారు.గత ఆరు సంవత్సరాలుగా తన ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నామని ఆయన గుర్తు చేశారు.15వ తేదీన ఉదయం 10 గంటలకు అన్ని గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన తండాలో భోగ్ బండారం జరుపుకోవాలని ఆయన సూచించారు.అదే రోజు గ్రామాల వారిగా ర్యాలీగా నిర్వహించి నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రానికి తరలి వెళ్లాలని ఆయన కోరారు..గిరిజనులు గౌరవంగా భావించి శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు పర్యట ఘనంగా జరుపుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు రాజకీయ నేతలు,కూడా పార్టీలకతీతంగా హాజరవుతారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి,మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,శివ్వంపేట తాజా మాజీ ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, తాజా మాజీ జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్ గుప్తా,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,శివ్వంపేట తాజా మాజీ సర్పంచ్ పి.శ్రీనివాస్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,స్థానిక తహసిల్దార్ కమలాద్రి,ఎస్సై చల్ల మధుకర్ రెడ్డి,ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా,ఎంఈఓ,కే.బుచ్చా నాయక్,సీనియర్ నాయకులు సింగయిపల్లి గోపి,తదితరులు కూడా హాజరు అవుతారని రవి నాయక్ విలేకరులకు తెలిపారు.

## జిల్లా స్థాయి సైన్స్ సంబరాల పోస్టర్ల ఆవిష్కరణ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**

జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ఫిబ్రవరి28న జన విజ్ఞాన వేదిక మల్లు స్వరాజ్యం ట్రస్టు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సైన్స్ సంబరాలు పోస్టర్ లను మంగళవారం నిర్మల హృదయ పాఠశాలలో ఆవిష్కరించారు. ఫిబ్రవరి 25న నిర్మల హృదయ పాఠశాలలో నిర్వహించే జిల్లా స్థాయి సైన్స్ పోటీలను జయప్రదం చేయాలన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్,, ఉపాధ్యాయులకు ఉపాన్యాస పోటీలు ఉంటాయాన్నారు. గెలుపొందిన వారికి వరుసగా 3 వేలు,2 వేలు,వెయ్యి రూపాయల క్యాష్ ప్రైజ్ తో పాటు మెమోంటోస్ ఉంటాయాన్నారు. ప్రతి స్కూల్ నుండి పోటీ కి ఒక్కరు చొప్పున పంపాలన్నారు. ఛీఫ్ గెస్ట్ గా డీ ఈ ఓ. శ్రీ అశోక్ హాజరవుతారన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో నర్రా రామారావు, జయని నెహ్రు, రామ్మోహనరావు కొయేడి నర్సింలు గౌడ్, ప్రసాదరావు,శ్రీనివాస్,రామకృష్ణ, నిర్మల్ హృదయ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మల, సరిత, సూరి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన పొలిటికల్ బిసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాచాల యుగంధర్ గౌడ్





**-ప్రిన్సిపల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి**

**-టీచర్లను వేధింపులకు గురి చేస్తున్న కీచక ప్రిన్సిపల్**

**-పాత ఫర్నిచరుతో పాటు పచ్చని చెట్లను సైతం అమ్ముకున్న ఘనుడ**

**-గతంలోనూ రెండు సార్లు సస్పెండ్ అయినా మారని తీరు కీచక ప్రిన్సిపల్ పై విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి11:**

అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం బీచుపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ను వెంటనే సస్పెండ్ చేసి అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం బీచుపల్లి గురుకుల పాఠశాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు.పాఠశాల కిచెన్,డైనింగ్ హాల్, తరగతి గదులను పరిశీలించి,పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఈ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్నఉపాధ్యాయులను,ముఖ్యంగా మహిళా టీచర్లను ప్రిన్సిపల్ వేధిస్తున్నాడని తమ దృష్టికి వచ్చిందన్నారు. గత కొద్ది రోజుల క్రితం బీచుపల్లి గురుకుల విద్యార్థులు కాలినడకన 16 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాకొద్దు అంటూ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఉన్నతాధికారులు ప్రిన్సిపల్ పై ఎలాంటి చర్య తీసుకోకుండా కొనసాగించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కీచక ప్రిన్సిపల్ టీచర్లను వేధింపులకుగురిచేయడమే గాక పాత ఫర్నిచరుతో పాటు పచ్చని చెట్లను సైతం అమ్ముకున్న ఘనుడని మండిపడ్డారు. ఈ కీచక ప్రిన్సిపల్ గతంలోనూ రెండు సార్లు సస్పెండ్ అయ్యాడని, అయినా కూడా తీరు మార్చుకోకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.పాఠశాలలో మౌలిక వసతులు కూడా సరిగాలేవని విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించారు కానీ వాటికి నీటి సౌకర్యాన్ని కల్పించకపోవడంతో అవి నిరుపయోగంగాఉన్నాయన్నారు.పక్కనే ఉన్న కృష్ణానది నుండి లిక్కర్ కంపెనీకి నీళ్ళు ఇస్తున్న ప్రభుత్వంవిద్యాలయానికి ఇవ్వకపోవడం దారుణమన్నారు.స్థానిక ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ఇంతవరకు గురుకుల పాఠశాలను సందర్శించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు.కూరగాయలు కడగకుండానే కట్ చేసి విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేస్తున్నారని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణని కలిసి తక్షణమే ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ను సస్పెండ్ చేయాలని ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్,నాయకులు వివి గౌడ్,వనం తిరుపతయ్య యాదవ్,బత్తుల జితేందర్,రాఘవేందర్ గౌడ్,దేవర శివ,నాగరాజు యాదవ్,వసంత చారి, బోయ ఈదన్న, తెలుగు నాగరాజు,గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శివ్వంపేట మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్ గుప్తా ను సన్మానించిన ప్రముఖులు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తల్లిదండ్రులు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 11:**




మండల కేంద్రమైన శివంపేటలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిపోయిన విషయం విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగంలో లేని విషయం గ్రామ ప్రజలు,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా తెలుసుకొని పాఠశాల భవనాన్ని తన సొంత నిధులతో దాదాపు పది లక్షల రూపాయలు తో (10,00000) తీర్చిదిద్ది శివ్వంపేట విద్యార్థిని విద్యార్థుల వారి తల్లిదండ్రుల,ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల కోరిక మేరకు తీర్చిదిద్ది సర్వాంగ సుందరంగా మోడల్ పాఠశాల వలె తీర్చిదిద్ది విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిన స్రవంతి నవీన్ గుప్తా కి ధన్యవాదాలు తెలుపుతూ,,,, నవీన్ గుప్త ఈరోజు పాఠశాలకు ఆహ్వానించి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు.ఈ సందర్భంగా నవీన్ గుప్తా మాట్లాడుతూ ఆధునిక పాఠశాల వలె తీర్చిదిద్దిన పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు అత్యున్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు,శివ్వంపేట గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు, పలువురు ప్రముఖులు,గ్రామ పెద్దలు,స్రవంతి నవీన్ గుప్త కి ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్,బిస్కుందు అంజయ్య,మాజీ కోఆప్షన్ నెంబర్ దావూద్ భాయ్, బిజిలిపురం సత్తయ్య,వంజరి గౌరీ శంకర్,ఇసు గారి శ్రీనివాస్,కమలయ్య గారి వెంకటేష్,వజ్జే శ్రీనివాస్,దేవుని బోయిన కృష్ణ,బాసంపల్లి ప్రభు లింగంగౌడ్,మెతుకు మల్లేష్,షేక్ అలీ,కమ్మరి ఆచారి,రాజుపేట రాములు,సరిగారి నారాయణ,లస్కర్ ఆంజనేయులు,మొహమ్మద్ సద్దాం,మ్యాస ఆంజనేయులు,సంఘని శ్యాంసుందర్,కములయ్య గారి రాములు,పెద్ద కోళ్ల బిక్షపతి,కర్రె మైసయ్య,ఇసారపు శ్రీనివాస్ గౌడ్,బొట్టు కృష్ణ,వర్రే మహేష్ యాదవ్,శేషని ఆంజనేయులు,పిఎన్జి యువసేన సభ్యులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి






**-13 వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని**

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

మెదక్ (ప్రజాజ్యోతి ),11 ఫిబ్రవరి

ఈ నెల 27 న జరుగనున్న మెదక్, నిజామాబాద్ అదిలాబాద్ , కరీంనగర్ గ్రాడ్యుయేట్ కాన్స్టెన్సీ , ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని. అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో మెదక్, నిజామాబాద్ అదిలాబాద్ , కరీంనగర్ గ్రాడ్యుయేట్ కాన్స్టెన్సీ , ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల నిర్వహణకు విధులు కేటాయించిన పిఓలు, ఏపిఓలు, సెక్టార్, నోడల్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ నెల 27 న నిర్వహించే మెదక్, నిజామాబాద్ అదిలాబాద్ , కరీంనగర్ గ్రాడ్యుయేట్ కాన్స్టెన్సీ , ఉపాధ్యాయ శాసన మండలిఎన్నికల పోలింగ్ నిర్వహణపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. . మెదక్ జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు-22 ఏర్పాటు చేసినట్లు . ,11,953 మంది ఓటర్లు ,ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు-21 ఉండగా , 1281 మంది ఓటర్లు, తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. 43 మంది పిఓలు,43 ఏ పీ ఓ . విధులు కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణలో పిఓ లు, ఏపిఓలు, విధులు చాలా కీలకమని తెలిపారు. విధులపై పిఓలు, ఏపిఓలు, ఎన్నికల సంఘం విడుదల చేసిన హ్యాండ్ బుక్ ప్రకారం సమగ్రమైన అవగహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. పిఓలు, ఏపిఓలు, హ్యాండ్ బుక్ ను చదవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ బ్యాలెట్ పేపరు ద్వారా జరుగుతుందని తెలిపారు. కౌంటర్ ఫైల్ పై ఓటరు యొక్క సీరియల్ నెంబర్, పోలింగ్ కేంద్రం సంఖ్య తప్పకుండా నమోదు చేయాలని అన్నారు. పురుషుల, మహిళా ఓటర్ల సంఖ్యను తప్పక నమోదు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ పేపరును ఓటరుకు ఇచ్చేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి ఇవ్వాలని, ఓటర్లు ఓటు హక్కులో పిఓ ఇచ్చిన వాయిలెట్ కలర్ స్కెచ్ పెన్ ద్వారా ఓటు వేసే వ్యక్తి పేరు పక్కన క్రమసంఖ్య లో. మాత్రమే నంబర్లు వ్రాయాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ జాగ్రత్తగా మడిచి డబ్బాలో వేయించాలని, . పిఓ లతో పాటు పోలింగ్ కేంద్రాలకు ముగ్గురు సిబ్బందిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. సాధారణ ఎన్నికల మాదిరి మాక్ పోలింగ్ ఉండదని, కాబట్టి పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ బాక్స్ ఓపెన్ చేసి చూపించాలని, దాన్ని వీడియో చిత్రీకరణ చేయాలని తర్వాత ఆ బాక్సును సీల్ వేసి క్లోజ్ చేసిన తర్వాత పోలింగ్ ప్రారంభించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సు నిండితే మరొక బాక్సు ఏర్పాటు చేస్తే మొదటి బాక్సు నంబర్ పోలింగ్ కేంద్రం నంబర్ స్పష్టంగా రాయాలని సూచించారు. ఓటర్లు పేరులో తప్పులు ఉంటే , ఏదేని గుర్తింపు కార్డు ఆధారంగా ధ్రువీకరణ తర్వాత ఓటు హక్కుకు అనుమతించాలని తెలిపారు. టెండర్, చాలెంజ్ ఓట్లు ఏవైనా నమోదు అయితే పోలింగ్ అధికారులకు ఇచ్చే ప్రత్యేక మైన ఎన్వలప్ లలో భద్రపరచాలన్నారు. ఓటర్లకు ఓటు వేసిన తర్వాత ఎడమ చేతి వేలుకు ఇంకును అంటించాలని తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్లు సెల్ ఫోన్, పెన్, పెన్సిల్, మంచినీళ్లు బాటిల్స్ తదితర ఎలాంటి వస్తువులను పోలింగ్ కేంద్రం లోపలికి అనుమతించకూడదని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు ఇతర ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేయాలని అన్నారు. ఈ నెల 13 వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరిండెంట్ శ్రీనివాసాచారి జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి సంబంధిత పిఓలు, ఏపీవోలు నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# హత్యా కేసులో నిందితులకు జీవిత ఖైదు

**- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):

గతంలో అత్యా నేరంకు పాల్పడిన నిందితులకు జీవిత ఖైదు తో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ డిస్ట్రిక్ట్ స్పెషల్ జడ్జ్ తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి తెలిపారు. 27.12.20214 సంవత్సరం లో వికారాబాద్ జిల్లాలోని మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరం లో నిందితులకు జీవిత ఖైదు తో పాటు ఒక్కొకరికి 1000 రూపాయల జరిమానా, నేరస్తులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 6 నెలల సాధారణ జైలు శిక్ష విదిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం వెల్లడించారని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. 27.12.2014 న ఘనపూర్ గ్రామం , మర్పల్లి మండలం కు చెందిన పట్లోళ్ల సంగమ్మ భర్త లెట్ బస్వరాజ్, వృత్తి : కూలీ , కులం: బలిజ నుండి ఫిర్యాదు అందినది ఏమనగా తన స్వగ్రామం ఘనపూర్ బ్రతుకుదెరువు కోసం ఇస్మాపూర్ లోనివాసం ఉంటుంది . తేదీ 27.12.2014 నాడు తన బావ పట్లోళ్ల మల్లెట్టి చనిపోవడం తో పిర్యాదురాలు తన కుటుంబ సభ్యులతో కలిసి అంత్యక్రియలకు తన స్వగ్రామం ఘనపూర్ వచ్చింది. అంత్యక్రియల అనంతరం రాత్రి అందాజ 0930 గంటలకు తన కుటుంబ సభ్యులతో కలిసి తన ఇంటి ముందు మంట కాపుకుంటుండగా తన గ్రామస్తులైన పట్లోళ్ల శ్రీను, మల్లేశం (మల్లన్న పటేల్ ), సలీం , శివయ్య పటేల్ లు గత సంవత్సరం అమృతం పటేల్ ను చంపిన విషయాన్ని మనుసులో ఉంచుకొని ఫిర్యాది ఇంటి దగ్గరకు వచ్చి పిర్యాదురాలి చిన్న కుమారుడైన పట్లోళ్ల సురేష్, వయస్సు 28 సంవత్సరములు ను ఇంట్లో నుంచి గుంజుకొని వచ్చి కత్తులతో , రాళ్ళతో దాడి చేసి కొట్టి చంపినారు అని ఫిర్యాదు రాగా అప్పటి మర్పల్లి ఎస్ఐ అరుణ్ కుమార్ కేసునమోదు చేయడం జరిగింది. అనంతరం అప్పటి మోమిన్ పేట్ సిఐ ఎవి రంగా కేసును దర్యాప్తు చేసి కోర్ట్ నందు ఛార్జ్ షీట్ ను సమర్పించగా వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి బుదవారం నిందితులు, ఏ 1) పట్లోళ్ల శ్రీనివాస్ , ఏ2) మల్లేశం ( మల్లన్న పటేల్ ), ఏ3) సలీం, ఏ4) శివయ్య పటేల్ లకు జీవిత ఖైదు తో పాటు ఒక్కొకరికి 1000 రూపాయల జరిమానా నేరస్తులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 6 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపినారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా పని చేసిన పీపీ లు సుధాకర్ రెడ్డి, వి. రవి కుమార్, డిఎస్పి వికారాబాద్, కే శ్రీనివాస్ రెడ్డి మొదటి ఐఓలు అప్పటి మర్పల్లి ఎస్సై అరుణ్ కుమార్ , రెండవ ఐఓ అప్పటి మోమిన్ పేట్ సిఐ ఎవి రంగా , ప్రస్తుత ఎస్ఐ వి సురేష్, ప్రస్తుత సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ , అదనపు సిడిఓ లు జి.శ్రీశైలం, బ్రీఫింగ్ ఆఫీసర్ లు బి.వీరన్న, లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.



## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**-సిడిపిఓ హేమా భార్గవి**



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 11:

శివ్వంపేట మండలం లోని అంగన్వాడి కేంద్రాలను నర్సాపూర్ సిడిపిఓ ఆకస్మిక తనిఖీ చేశారు.మండలంలోని గోమారం,నవాబుపేట,భిక్య తండా, పిలుట్ల,అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,కేంద్రానికి వచ్చే పిల్లలు,తల్లులు ఆరోగ్యలక్ష్మి భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అంగన్వాడి కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు.ఆరోగ్య లక్ష్మి భోజనానికి వచ్చే తల్లులను పలకరించి ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాలలో ఏ విధంగా భోజనం ఉంటుంది అని అడిగి తెలుసుకున్నారు,ఏదైనా సమస్య ఉంటే వెంటనే తెలియజేయాలని అన్నారు,విధుల పట్ల అంగన్వాడీ టీచర్లు ఆయాలు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తెలిపారు,అంగన్వాడి కి వచ్చే పిల్లలకు ప్రీస్కూల్ విద్యా కార్యక్రమాలు తప్పనిసరిగా నేర్పించాలని తెలిపారు.అనంతరం నర్సాపూర్ మండలం తుజల్పూర్ గ్రామం లోని అంగన్వాడి కేంద్రాన్ని కూడా సందర్శించారు.ఈ కార్యక్రమంలో శివ్వంపేట సూపర్వైజర్ సంతోష వసుమతి వారి వెంట ఉన్నారు,

## అర్బన్ ఎమ్మెల్యే ఇంట్లో తేనీటి విందు ఆరగించిన గవర్నర్ ఇంద్రసేన రెడ్డి



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా నేడు నిజామాబాదు అర్బన్ నియోజకవర్గానికి విచ్చేసిన త్రిపుర గవర్నర్ ఎన్ ఇంద్రసేన రెడ్డి ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు తన స్వగృహంలో తేనీటి విందు ఏర్పాటు చేయడం జరిగింది. అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ జిల్లా ప్రముఖులతో కలిసి గవర్నర్ గారికి బొకే, శాలువాతొ ఘనంగా సత్కారించి స్వాగతం పలకడం జరిగింది,అనంతరం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు, పోతంకర్ లక్ష్మి నారాయణ,న్యాలం రాజు, బీజేపీ,మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డికి ఘన సన్మానం

**-పెద్దాపూర్ లక్ష్మీనరసింహస్వామి మల్లిఖార్జున స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన సంజీవరెడ్డి**

**-జె కె శేఖర్ యాదవ్**



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి )**

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా అధ్యక్షున్ని తన నివాసంలో ఆహ్వానించి ఘనంగా సన్మానించిన జెకె శేఖర్ యాదవ్ పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షునిగా పగ్గాలు చేపట్టి తొలిసారిగా జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి, మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని దర్శించుకుని స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయదుందుభి మోగించాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా కర్రె సంజీవరెడ్డి, జె కె శేఖర్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఢిల్లీ ఎన్నికల విజయం స్పూర్తిగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా బిజెపికి అనుకూల పవనాలు వీస్తున్నాయని వీటిని ఒడిసి పట్టుకుని తెలంగాణ లో సైతం అధికారంలోకి వస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు సీట్లను కైవసం చేసుకోవడమే కాకుండా, రాబోయే స్థానిక సంస్థల్లో సైతం పెద్దపల్లి జిల్లాలో అత్యధిక స్థానాలు సాధించి యహమా సత్తా చాటుతామని అన్నారు. జిల్లాలో గ్రామ గ్రామాన బిజెపిని విస్తరించేందుకు తాను అవిశ్రాంతం కృషి చేస్తానని, కార్యకర్తలు అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి బిజెపిని వైభవ స్థితికి తీసుకొచ్చేందుకు పాటుపడతానని స్పష్టం చేశారు. ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్, బిజెపి సీనియర్ నేతలు అమరగాని ప్రదీప్ కుమార్, కంకణాల జ్యోతిబసు, తీగల అశోక్ గౌడ్, పెద్దోళ్ల ఐలయ్య, కొక్కుల భద్రయ్య, చిప్ప వెంకటేష్ , కొజ్జా కనకయ్య, వి కనక శేఖర్ , గూడూరు నరేష్ , పెసర రాజు , ఆషాడం వెంకటేష్ ,మేరుగు కనకన్న, కొల్లూరి స్వామి, బొజ్జ సంపత్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## కందుకుర్తి త్రివేణి సంఘమాంను పర్యటించిన త్రిపుర గవర్నర్.

**రెంజల్, ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి ):**



రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ హెడ్గేవర్ స్మృతి మందిర నిర్మాణాన్ని త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి మంగళవారం రోజున పరిశీలించారు.
తదనంతరం రామాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేను ఈ స్థాయికి రావడానికి ఆర్ఎస్ఎస్ కారణమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, రెంజల్ మండల బిజెపి అధ్యక్షుడు గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాశగుట్ట మల్లన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి









**-ఒగ్గు వాళ్ళ డప్పులతో ఆమెకు ఘన స్వాగతం,,,,**

**-మల్లన్న దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించిన పద్మాదేవేందర్ రెడ్డి,,,,**

**-బండ్లు బోనాలు ఘనంగా సమర్పించిన యాదవులు పురజనులు,,,,,**

**రామాయంపేట ఫిబ్రవరి 11(విజయ క్రాంతి)**

రామాయంపేట పట్టణంలోని కాశగుట్ట మల్లన్న ప్రతి సంవత్సరం వైభవంగా జరిగే ఘనమైన జాతరకు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు కార్పొరేషన్ మాజీ చైర్మన్ రామాయంపేట మున్సిపల్ చైర్మన్ తదితరులు దర్శించుకొని ఘనంగా పూజ నిర్వహించారు. మెదక్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మంగళవారం స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకోవడానికి దేవాలయానికి చేరుకున్నారు. ఆమెకు యాదవ సంఘం నిర్వాహకులు పెద్దలు పెద్ద ఎత్తున వగ్గు వాళ్ళ డోలు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమెకు ఆలయంలో పూజారి పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా పద్మాదేవేందర్ రెడ్డి మల్లన్న ఎల్లమ్మ అమ్మవారిని కూడా దర్శించుకున్నారు. ప్రతి సంవత్సరం యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో మల్లన్న జాతర ఉత్సవాలను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా మంగళవారం రేణుక ఎల్లమ్మ వివాహం అన్నదాన కార్యక్రమాలు బోనాల ప్రదక్షణ రామాయంపేట పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు మల్లన్న దేవునికి బండ్లతో భక్తితో ప్రదక్షిణలు నిర్వహిస్తారు. మంగళవారం సాయంత్రం బండ్లు, బోనాలు ప్రదక్ష నిర్వహించి తిరిగి ఇళ్లకు చేరుకున్నాయి. పెద్ద ఎత్తున భక్తులు రామాయంపేట నుండే కాకుండా చుట్టు ముట్టు ప్రాంతాల నుండి కూడా మల్లన్న దేవాలయానికి చేరుకొని జాతర ఉత్సవాలను ఘనంగానిర్వహించుకున్నారు. శాంతియుతంగా ప్రశాంతంగా మల్లన్న జాతర జరిగినట్లు యాదవ సంఘం పెద్దలు తెలిపారు. మల్లన్న ఎల్లమ్మల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లె జితేందర్ గౌడ్. పుట్టి విజయలక్ష్మి. ఎస్.కె హైమద్. అస్సుద్దిన్. చింతల రాములు. కొండల్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## ఫర్నిచర్ మరమ్మత్తుల దుకాణంలో అగ్ని ప్రమాదం





**-అగ్ని ప్రమాదంతో పరుగులు తీసిన విద్యార్థులు**

**-అగ్ని ప్రమాదంపై పాలు అనుమానాలు!**

**- పొగతో నిండిపోయిన పాఠశాల ప్రాంగణం**

**తాండూరు ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి :-**

పురాతన ఫర్నిచర్స్ మరమ్మత్తులు చేసే దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించింది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. పూర్తి వివరాలు లోకి వెళితే తాండూర్ పట్టణం మల్ రెడ్డిపల్లికి వెళ్లే మార్గంలో మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ అనే వ్యక్తి సోనియా రెగ్జిన్, సోఫా ఫర్నీచర్ మరమ్మత్తుల దుకాణం నిర్వహిస్తున్నాడు . మంగళవారం రోజు దుకాణంలో ఉన్నట్లుండి అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయి. నిర్వాహకుడు గమనిస్తూ ఉండగానే మంటలు దుకాణం అంతా వ్యాపించి ఏమి చేయలేని పరిస్థితి దాపురించింది. దాదాపు కొన్ని నిమిషాల పాటు మంటలు చెలరేగాయి. ఇట్టి విషయం అగ్నిమాపక సిబ్బంది, స్థానిక పోలీసులకు తెలియడంతో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. స్థానిక మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని తనవంతుగా సహాయం అందించారు. ప్రమాదం జరిగిన దుకాణానికి పక్కనే ప్రైవేటు పాఠశాల కొనసాగుతుంది. ప్రమాదం జరిగిన వెంటనే యజమాన్యం అప్రమత్తమై విద్యార్థులను బయటకు తరలించారు. మరోవైపు అగ్ని ప్రమాదానికి గల కారణం దుకాణం యజమాని నిర్లక్ష్యమే అంటూ స్థానికులు ఆరోపించారు. ఈ ప్రమాదంతో సుమారు రూ 4లక్షల వరకు ఆస్థినష్టం జరిగినట్లు అంచనా వేశామని అగ్నిమాపక సిబ్బంది వెల్లడించారు.

# మిసెస్ ఇండియా 2025 జాతీయ వేదికపై తెలంగాణ విజేతలు

**- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు 11మంది విజేతల ప్రాతినిధ్యం**

**- మిసెస్ ఇండియా 2025 ప్రాంతీయ డైరెక్టర్ మమతా త్రివేది వెల్లడి**



**బంజారాహిల్స్, ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి) :**
మిసెస్ ఇండియా 2025 జాతీయ వేదికపై రాష్ట్ర స్థాయికి చెందిన 11 మంది విజేతలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తారని ప్రాంతీయ డైరెక్టర్ మమతా త్రివేది పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దమిసెస్ ఇండియా తెలంగాణ 2025 గ్రాండ్ ఫినాలేను విజయవంతంగా నిర్వహించిన తర్వాత ఈ సంవత్సరం చివర్లో జరగనున్న మిసెస్ ఇండియా 2025 జాతీయ వేదికపై రాష్ట్ర స్థాయి 11 మంది విజేతలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. డాక్టర్ రష్మి కాండ్లికర్, డాక్టర్ పి సీత సూపర్ క్లాసిక్ విభాగంలో (60 ఏళ్లు పైబడిన వారు) తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తారని, మైత్రేయీ అమృత, అర్చన కొనకంచి, జె శ్రుతి క్లాసిక్ విభాగంలో పాల్గొంటారని పేర్కొన్నారు. శ్రీమతి కేటగిరీలో సుదీప్తా దాష్, మితాలీ అగర్వాల్ పాల్గొంటారని, డాక్టర్ రష్మి ఒక డెంటల్ సర్జన్, మైత్రేయీ ఒక పెద్ద ఎంఎన్సిలో మేనేజర్, డాక్టర్ సీత ప్రఖ్యాత దాత, అర్చన ఒక కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్, సుదీప్త ఫిట్‌నెస్ ట్రైనర్, మితాలీ కమ్యూనికేషన్స్ ఇంజనీర్, శ్రుతి ఒక గ్లోబల్ మ్యూజిక్ టీచర్లుగా ఉన్నారని వివరించారు. 2017లో మిసెస్ ఇండియా, మిసెస్ ఆసియా ఇంటర్నేషనల్ ప్రపంచ టైటిళ్లను గెలుచుకున్నానని, తన విజేతల పట్ల తాను గర్వపడుతున్నానని, వారు తెలంగాణకు కిరీటాన్ని గెలుచుకుంటారని, జాతీయ స్థాయిలో రాష్ట్రం గర్వపడేలా చేస్తారని నమ్మకంగా ఉన్నానని అన్నారు. మిసెస్ ఇండియా తెలంగాణ అనేది ఒక మహిళా సాధికారత కార్యక్రమం అని తెలిపారు. వివాహిత మహిళలు తమను తాము గుర్తించుకోడానికి, వారిలోని ప్రతిభను ప్రదర్శించడానికి, వారి పూర్తి సామర్థ్యాన్ని గ్రహించడానికి ఇది అతిపెద్ద వేదిక అన్నారు. ఇక్కడ ఎత్తు, బరువు, చర్మం రంగు మొదలైన శారీరక లక్షణాలపై పట్టింపు లేదని, వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమే అన్నారు. ప్రతి స్త్రీ అందంగా ఆత్మవిశ్వాసంతో ఉండాలని వారిని ప్రోత్సహించడమే మిసెస్ ఇండియా2025 ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. మమతా త్రివేది గురించి మిసెస్ ఇండియా విజేతగా, మిసెస్ ఆసియా ఇంటర్నేషనల్ వరల్డ్ విజేతగా, సెవా వ్యవస్థాపక అధ్యక్షురాలుగా, పంకజ్ పబ్లికేషన్స్ డైరెక్టర్, "ప్రైడ్ ఆఫ్ తెలంగాణ" అవార్డు గ్రహీతగా, ది అక్షయ పాత్ర ఫౌండేషన్ గుడ్‌విల్ అంబాసిడర్ గా, బెస్ట్ బ్యూటీ పేజెంట్ ఆర్గనైజర్ అవార్డు గ్రహీతగా, బెస్ట్ డైరెక్టర్ మిసెస్ ఇండియా గా, మిసెస్ ఇండియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ డైరెక్టర్ గా మమతా త్రివేది ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి



**-బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి,మేఘా రెడ్డి**





**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి**
అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి మండలం గౌరారం నుండి వనపర్తి జిల్లా ఘనపురం మండలం సల్కెలాపురం వరకు 2.25 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించే బీటీ రోడ్డు పనులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామం, ప్రతి తాండాకి కొత్తగా బీటీ రోడ్లను నిర్మాణం చేస్తామని,ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల అందుతాయన ప్రతి ఒక్కరికి రైతు భరోసా పథకంలో భాగంగా రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని, ఎవరు అధైర్య పడవద్దని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయి చరణ్ రెడ్డి,ప్రజలు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లికి బోనామెత్తిన సాటాపూర్ గ్రామస్తులు.





**రెంజల్, ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో మంగళవారం రోజున పోచమ్మ తల్లికి సాటాపూర్ గ్రామస్తులు బోనమెత్తారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున బోనాల పండుగ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని కులస్తులు అందరూ కలిసి ప్రతి ఇంటి నుండి ఒక బోనం చొప్పున తీసి పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయం దగ్గరికి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించి అనంతరం మేకలను బలి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున హాజరై మంగళ హారతులతో డప్పు చప్పులతో పోతరాజుల నృత్యాలతో కన్నుల పండగ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు,మరియు గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**చేవెళ్ల, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):**
చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన రమేష్ (30). వృత్తిరీత్యా వ్యవసాయం కూలి పనులు చేసుకుంటూ కుటుంబీకులతో జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే కూలీ పని చేసుకుని ఇంటికి వచ్చి గ్రామంలో పుట్టినరోజు వేడుకలకు వెళ్తానని చెప్పి ఇంటిలో నుండి వెళ్లిపోయాడు. రాత్రి అయిన ఇంటికి తిరిగి రాకపోవడంతో మధ్య రాత్రి 12 గంటలకు గ్రామానికి చెందిన సుధాకర్ మీ భర్తకు ఫామ్ హౌస్ లో పిడ్స్ వచ్చింది కింద పడిపోయాడని అతని భార్యకు సమాచారం ఇచ్చారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి అతని తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడని తెలిపారు. భార్య స్వప్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గుడిమల్కాపూర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా షాబాద్ మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం



షాబాద్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి)

షాబాద్ మండలం హైతాబాద్ గ్రామానికి చెందిన కావలి చంద్రశేఖర్ ముదిరాజ్, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా షాబాద్ మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో షాబాద్ మండల ముదిరాజ్ భవన్ లో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నానాజ్‌పూర్ లింగం ముదిరాజ్ , ముదిరాజ్ సంఘం గౌరవాధ్యక్షులు కుర వెంకటయ్య ముదిరాజ్, షాబాద్ మండలం ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పాలమాకుల మాసయ్య ముదిరాజు , సంఘం నాయకులు పాలమాకుల మల్లయ్య ముదిరాజ్ , శ్రీనివాస్ ముదిరాజ్ ,మల్లేష్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్ , గౌరీశ్వర్ ముదిరాజు,వెంకటయ్య ముదిరాజ్ ,చంద్రయ్య ముదిరాజు , ముదిరాజ్ లు తదితరులు పాల్గొన్నారు

# ఎద్దుల ప్రదర్శన పోటీలను ప్రారంబించిన ఎంపిడీఓ



నర్వ మండలం పిబ్రవరి 11 ప్రజా జ్యోతి

నర్వ మండలం రాంపూర్ మఠం వద్ద నాలుగు రోజులు పాటు జరుగనున్న బ్రహ్మోత్సవాలు ఈనెల 10న ఘనంగా ప్రారంబం అయ్యాయి,రెండవ రోజు మంగలవారం శ్రీ శ్రీ శ్రీ శరణు గురు శంకర లింగ శివాలయంలో ప్రత్యేక పూజలతో పాటు కలిశపూజా,గణపతి హెూమం సాయంత్రం ద్వాదశా జోతిర్లింగాల మహా పడిపూజా, నందికోలు సేవా తదితర పూజాకార్యక్రమాలు జరిగాయి. అదేవిదంగ ఉదయం 10 గంటలకు సీనియర్ విబాగం తో అంతర్ రాష్ట్రం ఒంగోలు జాతి కాడెద్దుల బండలాగుడు బల ప్రదర్శన పోటీలు ప్రారబం అయ్యాయిఈ బల ప్రదర్శన పోటీలను నర్వ ఎం పిడీఓ శ్రీనివాసులు,కాంగ్రెస్ మండల పార్టి అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ లు ప్రారంబించారు.కార్యక్రమంలో డీ కృష్ణా రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వివేక వర్ధన్ రెడ్డి,శరణప్ప,పెద్దింటి ఆంజనేయాలు, మహేష్ గౌడ్,ఆయా గ్రామాల ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

# నేర రహిత సమాజ నిర్మాణంలో సిసి కెమెరాల పాత్ర కీలకం





**-ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానం**

**-టి జంక్షన్ వద్ద**

**-సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి**

మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ జిల్లా కూల్చారం పోలీస్ స్టేషన్ పరిదిలోని పోతనశెట్టిపల్లి గ్రామం పరిధిలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని గ్రామాల మరియు పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి తమ గ్రామాలలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అదుపు చేయవచ్చుని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఒకవేళ దొంగతనం జరిగినా సిసి కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవచ్చని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో నేరాలు అరికట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అన్ని గ్రామాలలో,పట్టణాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేసే విధంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని, మరియు ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపినారు. నేరాలను అదుపు చేయడం, అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించి పట్టుకోవడంలో సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఎన్నో దొంగతనాలు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సిసి కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకొని కేసులు ఛేధించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పని చేస్తుందని అందువల్ల సిసి కెమెరాల ప్రాధాన్యాన్ని గుర్తించాలని కోరారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాల్లో ప్రదాన కూడల్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. ఏడుపాయాల జాతర ముందస్తు బందొబస్త్ ఏర్పాట్లలో బాగంగా పార్కింగ్ ప్రదేశాలను మరియు భక్తులు స్నానం చేసే ఘాట్లను, ఆలయ పరిసరాలను పరిశీలించారు మరియు ప్రమాదకరమైన లోతు ప్రదేశాలను సూచించే విదంగా సూచికలను (ఫ్లెక్సీ లను ) ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్ , మెదక్ రూరల్ సి.ఐ.రాజశేఖర్ రెడ్డి , కూల్చారం ఎస్.ఐ.గౌస్ పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం







**-ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం**

**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి

బిజినపల్లి మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి అన్నారు.మంగళవారం బిజినపల్లి మండల పరిధిలోని సాయన్ పల్లి శివారులోని కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మార్కండేయ పంప్ హౌస్ ను తనకి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలువలు సకాలంలో పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రెండు పంటలకు సాగు నీళ్లు అందించేల చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ ఇంజనీర్లు పార్థసారధి,శివరాం లను ఆదేశించారు.పంప్ హౌస్ ద్వారా ఊరచెరువును నింపి ఆయకట్టు రైతుల పొలాలకు సాగునీరు అందించి రైతుల కండ్లలో ఆనందం నింపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజా పాలన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేలా చేస్తానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షుడు మిద్దె రాములు,మాజీ సర్పంచ్ అవంతి శంకర్, అమృత్ రెడ్డి, వెంకటస్వామి, తిరుపతయ్య,హరీశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,వీరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం





- మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి
- ఫార్మా నాలుగు గ్రామాల రైతులతో సమావేశం
- అభిప్రాయ సేకరణ కోసమే రైతులతో సమావేశం
- ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇవ్వబోమన్న రైతులు
- కోర్టు ఆదేశాలతో ఆన్లైన్లో రైతుల పేర్లు నమోదు చేయాలి
- కోర్టు ఆర్డర్ ప్రతులు, పేర్లు లేని రైతుల జాబితా అందజేత

**యాచారం, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):**

ఫార్మాసిటీ భూభాదిత నాలుగు గ్రామాలు మేడిపల్లి, నానక్ నగర్, తాడిపర్తి, కుర్మిద్ద రైతులతో ఇబ్రహీంపట్నం ఏసీపీ కార్యాలయంలో మంగళవారం మహేశ్వరం జోన్ డిసిపి సునీత రెడ్డి ముఖాముఖి సమావేశం నిర్వహించి రైతుల వద్ద నుంచి అభిప్రాయాలను సేకరించారు. డీసీపీ సునీత రెడ్డి గత మూడు రోజుల క్రితం కలెక్టరేట్ వద్ద రైతులు చేపట్టిన నిరసనకు గల కారణాలను ఒక్కొక్కరిని అడిగి వారి అభిప్రాయాలను స్వీకరించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును డిసిపి వద్ద వెల్లబోసుకున్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు కోసం గత ప్రభుత్వం భూములను సేకరించిందని డీసీపీ దృష్టికి తీసుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దు చేయడంతోపాటు భూములన్ని రైతులకు తిరిగి ఇచ్చేలా చేస్తామని వాగ్దానం చేశారని అన్నారు. ఫార్మాసిటీని రద్దు చేయకపోగా నాలుగు గ్రామాల రైతుల వద్ద నుంచి అదనపు భూముల కోసం నోటీసులు ఇచ్చి భూసేకరణకై సర్వేలు చేస్తుందని మొరపెట్టుకున్నారు. 12 వేల ఎకరాల భూములు టిఎస్ఐఐసి జాబితాలో చేర్చారని రైతుల పేరున ఉన్న మరో వెయ్యి ఎకరాలను నిషేధిత జాబితాలో ఉంచారని అట్టి భూముల్ని నిషేధిత జాబితాలో నుంచి తొలగించడంతోపాటు ప్రభుత్వం ద్వారా రైతులకు వర్తించే సంక్షేమ పథకాలను అమలు చేసేలా చూడాలని విన్నవించారు. కోర్టు ఆర్డర్ ప్రతులను, ఆన్లైన్లో పేర్లు లేని రైతుల జాబితాను డీసీపీకి అందజేశారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం రైతులందరి పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. తాము ఎట్టి పరిస్థితుల్లో తమ భూముల్ని ఇవ్వబోమని రైతులు తేల్చి చెప్పారు. 'తమ భూములు - తమ హక్కులు' కోసం పోరాడుతామని తమ ఆవేదనను వెలిబుచ్చారు. రైతుల అభిప్రాయాలు స్వీకరించిన అనంతరం డిసిపి మాట్లాడారు. వ్యవసాయ భూములతో జీవనోపాధి పొందుతున్న రైతులు భూములు కోల్పోతే రైతులు ఎవరికైనా బాధగా ఉంటుందన్నారు. రైతులతో స్వయంగా మాట్లాడడం ద్వారా వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. ఇందుకోసమే రైతులతో సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు. సేకరించిన రైతులందరి అభిప్రాయాలను కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులు చేసే ధర్నాలు నిరసనలు శాంతియుతంగా ఉండాలన్నారు. ఏసీపీ కేపీవి రాజు, సిఐలు కృష్ణంరాజు, జగదీశ్వర్ నరసింహారావు, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్తలు కవుల సరస్వతి, కుందారపు నారాయణ, కమిటీ సభ్యులు కానమోని గణేష్, సందీప్ రెడ్డి, మైపాల్ రెడ్డి, సామ నిరంజన్, మాజీ సర్పంచులు వెంకటరెడ్డి, దూస రమేష్, బందే రాజశేఖర్ రెడ్డి ఆయా గ్రామాల రైతులు సమావేశంలో పాల్గొన్నారు.

# వైభవంగా గంగమ్మకు బోనాలు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 11**

మండల పరి ధిలోని కన్నార గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన గంగమ్మ ఆలయం మూడవ వార్షికోత్సవం పరిష్కరించుకొని మంగళవారం రోజున ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం గ్రామం లో అందంగా ముస్తాబ్ చేసిన బోనాలను శివశక్తుల పూనకాలతో జై జై జై గంగమ్మ తల్లి అంటూ ఆలయం వద్దకు చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి అమ్మవారిక బోనాలు సమర్పించారు కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామ పెద్దలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# అనాథలకు సహాయపడుతున్న ఏఆర్ సేవా సమితి

**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 11:**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ మండలం పూడూరు గ్రామంలో ఏ,లక్ష్మి దేవమ్మ కు ఆమెకు ఇద్దరు కొడుకులు ఉండగా వారు మతిస్థిమితంతో ఉన్నారు అయితే లక్ష్మీదేవి కూలినాలి చేసుకొని కొడుకులకు ఉండగా ఉంటూ జీవనం కొనసాగిస్తుంది అయితే ఆమె పని చేసుకుంటే తినాలి లేకపోతే లేదు అనే విషయాన్ని తెలుసుకున్న ఏఆర్ సేవా సమితి వారు ఏ,లక్ష్మీదేవమ్మకు 25 కేజీల బియ్యం సహాయం చేయడం జరిగింది ఇలాంటి కుటుంబాలు ఇంకా ఎక్కడైనా ఉంటే ఏఆర్ సేవా సమితికి తెలపగలరని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఆర్ సేవా సమితి ప్రెసిడెంట్ రాజు, వైస్ ప్రెసిడెంట్ అశోక్, సెక్రెటరీ దేవరాజు, వాయిస్ సెక్రెటరీ అడ్వైజర్ మోజేసు, అడ్వైజర్ మహేష్, అడ్వైజర్ శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



# రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన డిఈఓ



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా విద్యాధికారి ఏ. రమేష్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనకి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వండే బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలని వంట ఏజెన్సీని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ముచ్చటిస్తూ సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఇంకా ఏమైనా ఏర్పాట్లు చేయాలా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నివేదిక ఇవ్వాలని ప్రిన్సిపల్ను కోరారు. పాఠశాలలో చదువులు, వసతులు, సమస్యలు, నిశితంగా పరిశీలించి పాఠశాలలో పరిశుభ్రతపై అధిక ప్రధానత ఇవ్వాలని, విద్యార్థులకు ఆరోగ్యం పరిశుభ్రత అత్యంత కీలకమని ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనాన్ని అందించాలని, రెసిడెన్సి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులంతా తల్లిదండ్రులు లేని విద్యార్థులని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. అనంతరం విద్యార్థుల తో కలిసి పాఠశాలలోనే రాత్రి బస చేశారు.

# రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపిక




**నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి):**



నాగిరెడ్డిపేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతికి చెందిన అరవింద్ ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీఈటి సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరిగిన 400 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ఈ నెల 18న జరిగే క్రీడాపోటీలో పాల్గొంటారని తెలిపారు. పాఠశాలకు చెందిన ప్రశాంత్, భవాని, మనోహర్ అండర్-14 విభాగంలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారని వారు తెలిపారు. పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థితో పాటు జిల్లా స్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులకు మరియు పిఈటీ సంతోష్ కు పాఠశాల ప్రనోపాధ్యాయురాలు జబీనా అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయికి ఎంపికైన అరవింద్ కు రాష్ట్ర స్థాయి పోటీలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ఎంపికవ్వాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాయికోడ్ లో హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న నాయకులు



నర్వ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) :



నర్వ మండలంలోని రాయికోడ్ గ్రామం లో మంగలవారం బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి క్రుషివల్ల ఎంపీ డీకే అరుణ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను బీజేపీ మండల నాయకులు ప్రారంభించారు. మండల అద్యక్షుడు అజిత్ సింహ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఎంపీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. అదే విధంగా రాయికోడ్ లో మండల అధ్యక్షుడు గ్రామస్తుల తో కలిసి లైట్లను ప్రారంభించి మాట్లాడారు. బంగారు హన్మన్న,కే హన్మంతు,జి అశోక్ యాదవ్,టైగర్ నర్సింహా,నౌసు నర్సింహా,కోడిగుడ్ల రాజు,తెల్లబల్లి అంజి,ఉప్పరి విజయ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు కొండ లింగన్న, కుర్మిరెడ్డి, చెన్నప్ప, రాములు, శ్రీను, కేశవులు, శేఖర్, చింటు పాల్గొన్నారు.

## నోటీసు బోర్డులో పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శన



యాచారం, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):

రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ, జెడ్పిటిసి - 2025 ఎన్నికలకుగాను రూపొందించిన ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నోటీసు బోర్డులో ప్రదర్శనకు ఉంచినట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి తెలిపారు. ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల జాబితాల వివరాలను పొందుపరిచినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వెలువడిన సజావైన ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్లంతా అధికారులకు సహకరించాలని ఎంపీడీవో కోరారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శైలజ, ఈసీ శివశంకర్ రెడ్డి ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాలను నివారించాలి





-జిల్లా వైద్యాధికారి డాక్టర్ కెవి.స్వరాజ్యలక్ష్మి

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి

మాతా శిశు మరణాలను నివారించి,మాతా శిశు సంరక్షణ కొరకు గృహ సందర్శనలు చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కేవీ.స్వరాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం లోని మినీ సమావేశ భవనంలో ఆశా నోడల్ వర్కర్స్ తో సమావేశం నిర్వహించి గర్వవతులను నమోదు చేసుకున్న తర్వాత రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన ఆహారం తో పాటు గర్భవతులలో కనిపించే ప్రమాదకర లక్షణాలు సాధారణ కాన్పు ప్రయోజనాలపై,గర్భవతులకు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. గర్భవతి ప్రసమించిన తర్వాత 3వ,7వ,14వ 21వ,28వ,42వ రోజులలో ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు గృహ సందర్శన చేసి బాలింత మరియు శిశు ఆరోగ్యం గురించి తెలుసుకొని మాతా శిశు సంరక్షణ కొరకు తీసుకోవాల్సిన చర్యల గురించి బాలింతలకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం ద్వారా మాతా శిశు మరణాలను నివారించవచ్చని అన్నారు. బాలింతలలో,శిశువులలో ప్రమాదకరమైన లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యాధికారికి తెలియజేయాలని శిశువుకు కేవలం ఆరు నెలల వరకు తల్లుపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలల తర్వాత ఇవ్వవలసిన ఆహారం గురించి బాలింతలకు అవగాహన కల్పించారు.



# అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

యాచారం, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):

నందివనపర్తి జడ్పీ హైస్కూల్ కు చెందిన 1982 - 1983 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళ్ పల్లిలోని ఓ రిసార్ట్ లో సోమవారం నిర్వహించారు. సమ్మేళనం ఆద్యంతం అలరించింది. 43 ఏళ్ల అనంతరం ఒకే చోట ఒకే వేదికపై కలుసుకున్న వారందరి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. జ్ఞాపకాలు ఎప్పుడూ మధుర స్మృతులే అని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధుల్ని నేర్పిన గురువుల్ని సన్మానించారు. వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులంతా ఆత్మీయ సమ్మేళన వేదికకు ఆహ్వానించి తమను సన్మానించడం ఆనందంగా ఉందని టీచర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాటి గురువులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎల్లమ్మ తల్లికి బోనాలు



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 11

మండల పరిధిలోని వెంకట్రావుపేట్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో భాగంగా మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ఘనంగా బోనాలు తీశారు. ముందుగా గౌడ సంఘం కల్లు డిపో వద్ద అందంగా ముస్తాబు చేసిన బోనాలు గ్రామ దేవత పోచమ్మకు డప్పు చప్పులతో తీసుకెళ్లి భోనం సమర్పించారు. సాయంత్రం అందంగా ముస్తాబు చేసిన బోనాలను సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు నేత్తిన పెట్టుకొని శివశక్తుల పూనకాలు తో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కి జై జై అంటూ ప్రధాన వీధుల గుండా నూతన ఆలయం వద్దకు చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి అమ్మవారికి బోనం సమర్పించారు బోనాల ఉత్సవాల్లో జోగినిల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం సభ్యులు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రముఖులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

